epaper:vishalabharati.com


# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

మంగళవారం, హైదరాబాద్ 11.02.2025 | 24 క్యారెట్లు 87,756.00 | కిలో వెండి 1,07,667.00 | 34 °C | సంపుటి:3 | సంచిక:112

www.vishalabharati.com

## బీర్ల ధరలు 15% పెంపు..



- అన్ని రకాల బ్రాండ్లపైనా వర్తింపు
- మందుబాబులకు సర్కారు షాక్
- ధరల నిర్ణయ కమిటీ సిఫారసులను సర్కారు ఆమోదం
- నేటి నుంచే అమల్లోకి కొత్త ధరలు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
వేసవిలో చల్లటి బీర్లు ప్రియం కానున్నాయి. బీర్ల ధరలు 15 శాతం పెరగనున్నాయి. ప్రస్తుతం ఉన్న గరిష్ఠ చిల్లర ధర (ఎంఆర్‌పీ)పై 15 శాతం పెంచేందుకు ప్రభుత్వం అనుమతించింది. చివరిసారిగా మూడేళ్ల క్రితం ధరలు పెరిగాయి. అయితే రెండేళ్లకోసారి ధరలను పెంచాలని ఎక్సైజ్ చట్టం చెబుతోంది. గత ఏడాది కాలంగా పెంచకపోవడంతో బీర్ల సరఫరాదారులు ప్రభుత్వానికి పలుమార్లు విజ్ఞప్తి చేశారు. దీనిపై ప్రభుత్వం ధరల నిర్ణయ కమిటీ వేసింది. హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి జైస్వాల్ నేతృత్వంలో త్రిసభ్య

..మిగతా 2 లో

## వారం రోజుల్లో స్థానిక షెడ్యూల్

### 6 కేటగిరీలుగా బీసీ రిజర్వేషన్లు



- గ్రామం, మండలం, జిల్లా, రాష్ట్రం వారీగా వర్తింపు
- ప్రభుత్వానికి డెడికేషన్ కమిషన్ నివేదిక
- 50 శాతం మించకుండానే రిజర్వేషన్లు
- త్వరలో ఖరారు చేయనున్న పంచాయతీ రాజ్ శాఖ
- అనంతరం ఎన్నికల షెడ్యూల్ విడుదల
- నెలాఖరు లోపు పోలింగ్

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్లకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వానికి డెడికేటెడ్ బీసీ కమిషన్ నివేదిక అందజేసింది. బీసీ కమిషన్ చైర్మన్ 700 పేజీలతో నివేదిక రూపొందించారు. సోమవారం నాడు సీఎస్ శాంతికుమారికి కమిషన్ చైర్మన్ బూసాని వెంకటేశ్వరరావు నివేదిక అందించారు. ఈ రిపోర్టును బీసీ సంక్షేమ శాఖకు పంపనున్నారు. కమిషన్ నివేదిక ఆధారంగా రిజర్వేషన్లు ఖరారు కానున్నాయి. గ్రామం ఒక యూనిట్‌గా వార్డు సభ్యుల రిజర్వేషన్లు, అలాగే మండలం ఒక యూనిట్ గా ఎంపీటీసీ, సర్పంచ్‌ల రిజర్వేషన్లు అందుబాటులోకి రావాలని తెలిపింది. జిల్లా యూనిట్ గా జెడ్పీటీసీల రిజర్వేషన్లు, రాష్ట్రం యూనిట్ గా జడ్పీ చైర్మన్ రిజర్వేషన్లను ఖరారు చేయాలని సూచించింది. మొత్తం ఆరు సెగ్మెంట్ల రూపంలో డెడికేషన్ కమిషన్ నివేదిక ఇచ్చినట్లు సమాచారం. డెడికేటెడ్ కమిషన్ దాదాపు మూడు నెలలు బీసీ రిజర్వేషన్ల ఖరారుపై కసరత్తు చేసినట్లు తెలుస్తోంది.

..మిగతా 2 లో

## మూడో విడత రైతు భరోసా విడుదల

- 2 ఎకరాల రైతుకు చేరిన నిధులు
- 34.69 లక్షల మంది ఖాతాల్లో రూ.2218.49 కోట్ల జమ

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
రాష్ట్రవ్యాప్తంగా 2 ఎకరాల వరకు భూమి కలిగిన రైతులకు రైతు భరోసా నిధుల విడుదల పూర్తయింది. దీంతో రైతు భరోసా అమలు ప్రారంభమైనప్పటి నుంచి సోమవారం వరకు 34.69 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.2,218.49 కోట్ల మేర నిధులు జమ



..మిగతా 2 లో

## 10 నెలలు రీజనబుల్ టైం కాదా?

- ఇంకెన్నాళ్లు సమయం కావాలి
- దానికి డిక్షనరీలో ఏం అర్థం ఉందో చెప్పాలి
- స్పీకర్ తీరుపై సుప్రీంకోర్టు ఆగ్రహం
- ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై వాదనలు
- 18వ తేదీకి విచారణ వాయిదా

..మిగతా 2 లో



## రంగరాజన్ పై దాడి కేసులో ఆరుగురు అరెస్ట్

- ఫోన్‌లో పరామర్శించిన సీఎం రేవంత్
- పోలీసులకు కీలక ఆదేశాలు
- పరామర్శించిన కేటీఆర్, సబిత
- నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్

..మిగతా 2 లో

## ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక ఫ్రీ

- రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం
- ఇసుక మాఫియాపై ఉక్కుపాదం
- బ్లాక్ మార్కెట్‌ను అరికట్టాలి
- ఇసుక రవాణా బాధ్యతలు కలెక్టర్లు, ఎస్పీలకు
- సామాన్యులకు తక్కువ ధరకే అందుబాటులోకి
- అధికారులకు సీఎం రేవంత్ ఆదేశాలు



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు సీఎం రేవంత్ రెడ్డి శుభవార్త చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఉచితంగా ఇసుక సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. తెలంగాణలో ఇసుక రవాణా, తవ్వకాల అంశంపై ఆయన కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇసుక ఉచితంగా సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. సామాన్య వినియోగదారులకు తక్కువ ధరకే ఇసుక లభించేలా చర్యలు తీసుకోవాలని సూచనలు చేశారు. గనులు ఖనిజాభివృద్ధిపై సమీక్షించిన సీఎం అధికారులకు పలు అంశాలపై

..మిగతా 2 లో

## దోషులుగా తేలిన నాయకులు పదవుల్లో ఉండొచ్చా?

- క్రిమినల్ కేసులుంటే ఉద్యోగానికే అనర్హులు
- అలాంటిది ప్రజా ప్రతినిధులు మళ్లీ ఎన్నిక అవుతున్నారు
- చట్ట సభల సభ్యుల కేసులపై సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు
- కేంద్ర ప్రభుత్వం, కేంద్ర ఎన్నికల సంఘానికి నోటీసులు
- మార్చి 4వ తేదీకి విచారణ వాయిదా

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
ఏదైనా నేరంలో దోషిగా తేలిన ఫోర్త్ క్లాస్ ప్రభుత్వ ఉద్యోగిపైనే జీవితకాలం నిషేధం విధిస్తున్నప్పుడు, దోషులుగా తేలిన వారు మళ్లీ ఎంపీలు, ఎమ్మెల్యేలు అవడాన్ని సుప్రీంకోర్టు ఆక్షేపించింది. క్రిమినల్ కేసుల్లో దోషులుగా తేలిన ఎంపీలు, ఎమ్మెల్యేలపై జీవితకాల నిషేధం విధించాలని కోరుతూ న్యాయవాది అశ్విని కుమార్ ఉపాధ్యాయ్ దాఖలు చేసిన ప్రజా ప్రయోజన



..మిగతా 3 లో




## మూడు స్థానాలకు 140 నామినేషన్లు

- నిన్నటితో ముగిసిన గడువు
- నేటి న ఉంచి నామినేషన్ల పరిశీలన
- 13 వరకు ఉపసంహకరణకు గడువు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
తెలంగాణలో గ్రాడ్యుయేట్స్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ పర్వం సోమవారంతో ముగిసింది. మూడు ఎమ్మెల్సీ స్థానాలకు కలిపి మొత్తం 140 మంది 280 సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. వరంగల్‌ఖమ్మంనల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గానికి మొత్తం 23 మంది అభ్యర్థులు 50 సెట్ల నామినేషన్లు వేశారు. మెదక్‌నిజామాబాద్‌ఆదిలాబాద్‌కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గానికి 100 మంది 192 సెట్ల నామినేషన్లు అందించారు. మెదక్‌నిజామాబాద్, ఆదిలాబాద్

..మిగతా 3 లో

## మీసేవ వెబ్‌సైట్‌లో రేషన్‌కార్డు దరఖాస్తుల స్వీకరణ

### పౌరసరఫరాల శాఖ ఆదేశాలు

- గందరగోళానికి తెరదించిన ప్రభుత్వం
- గతంలో అప్లయ్ చేసుకుంటే అవసరం లేదని స్పష్టం
- కొత్తగా అప్లయ్ చేసుకునే వారికి అవకాశం

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
రేషన్‌కార్డుల దరఖాస్తుల స్వీకరణ అంశంలో నెలకొన్న అయోమయానికి పౌరసరఫరాల శాఖ తెర దించింది. కొత్త దరఖాస్తులు స్వీకరించాలని నిర్ణయించింది. 'మీసేవ' అధికారులతో సోమవారం ఇక్కడి సివిల్ సప్లయిస్ భవన్‌లో సమావేశమై చర్చించిన మీదట ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. దీంతో 'మీ దరఖాస్తుల స్వీకరణ' ఆప్షన్‌ను అధికారులు




..మిగతా 3 లో

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
మంగళవారం,
11.02.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



vishalabharathi Telugu Daily



# మూడో విడత రైతు భరోసా విడుదల

తరువాయి భాగం

అయ్యాయి. రైతుబంధు పథకాన్ని రైతు భరోసాగా మార్చిన ప్రభుత్వం.. సీజన్‌కు రూ.6 వేల చొప్పున రెండు సీజన్లు కలిపి ఎకరాకు రూ.12 వేలు రైతులకు సాయం చేయాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఈ మేరకు యాసంగి సీజన్‌కు సంబంధించి ఎకరాకు రూ.6 వేల చొప్పున జనవరి 27 నుంచి రైతుల ఖాతాల్లో జమ చేయడం ప్రారంభించింది. ఆ రోజు ఎంపిక చేసిన 577 గ్రామాల్లోని 4.41 లక్షల మంది రైతులకు రూ.569 కోట్ల మేరకు జమ చేసింది. ఈ నెల 5 కల్లా ఎకరం వరకు భూమి ఉన్న రైతులందరి ఖాతాల్లో నిధులు జమ చేయడం పూర్తయింది. ఈ నెల 6 నుంచి 2 ఎకరాల వరకు భూమి ఉన్న రైతుల దాకా రైతు భరోసా నిధులు విడుదల చేయడం ప్రారంభించిన ప్రభుత్వం.. సోమవారం నాటికి దీనిని పూర్తి చేసింది. కాగా, ఇప్పటివరకు విడుదలైన నిధుల్లో అత్యధికంగా నల్లగొండ జిల్లాకు రూ.173.80 కోట్లు, సిద్దిపేట జిల్లాకు రూ.116.26 కోట్లు, సంగారెడ్డికి రూ.106.77 కోట్లు, సూర్యాపేటకు రూ.106.19 కోట్లు, ఖమ్మం జిల్లాకు రూ.105.28 కోట్ల చొప్పున విడుదలయ్యాయి. ఇదిలా ఉండగా.. రెండెకరాల వరకు నిధుల విడుదల పూర్తయిన రూ.2218.49 కోట్ల నిధులతోనే రాష్ట్రంలోని దాదాపు 45 శాతం మంది రైతులకు రైతు భరోసా సాయం అందిందిం. రెవెన్యూ లెక్కల ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 77 లక్షల మంది రైతులు రైతు భరోసా లబ్ధిదారులుగా ఉన్నారు.

## బీర్ల ధరలు 15% పెంపు..

తరువాయి భాగం

కమిటీ దీనిపై అధ్యయనం చేసింది. గతంతో పోలిస్తే పెరిగిన ముడిసరుకుల ధరలు, ఉత్పత్తిదారుల విజ్ఞప్తులు, పక్క రాష్ట్రాల్లో ధరలను అధ్యయనం చేసిన కమిటీ.. ఇటీవలే ప్రభుత్వానికి నివేదిక అందించింది. ప్రస్తుత ధరలపై 15 శాతం పెంచవచ్చని కమిటీ చేసిన సిఫారసులను ప్రభుత్వం సోమవారం ఆమోదించింది. కొత్త ధరలు మంగళవారం నుంచే అమల్లోకి వస్తాయని ఎక్సైజ్ శాఖ ముఖ్య కార్యదర్శి సోమవారం విడుదల చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అయితే బీర్ల ధరలను సాధారణంగా 15 శాతం పెంచాక దగ్గరి రూపాయికి సవరిస్తారు. ఉదాహరణకు..రూ.172.5 ఉన్న బీరు ధరను రూ.173 చేయవచ్చు. లేదా రూ.175గా ఖరారు చేయవచ్చు. ఈ విషయాన్ని కూడా ప్రభుత్వం ఉత్తర్వులో పేర్కొంది.

# రంగరాజన్ పై దాడి కేసులో ఆరుగురు అరెస్ట్

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలుగు రాష్ట్రాల్లో ప్రఖ్యాతినొందిన చిలుకూరు బాలాజీ ఆలయం ప్రధానార్చకుడు రంగరాజన్‌పై దాడి ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై అన్ని రాజకీయ పార్టీల కీలక నేతలు ఆయనను పరామర్శిస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లోని హిందూ మత సంస్థలు రంగరాజన్ కు తమ మద్దతు తెలుపుతూ.. నిందితులకు కఠిన శిక్ష విధించాలని డిమాండ్ చేస్తున్నాయి. కాగా ఈ దాడి కేసులో అరుగురిని అరెస్ట్ చేసినట్టు రాజేంద్రనగర్ డీసీపీ ప్రకటించారు. వీరిలో ఇద్దరు మహిళలు సహ నలుగురు యువకులు ఉన్నారు. వీరంతా ఖమ్మం, నిజామాబాద్ కు చెందిన వారీగా డీసీపీ తెలిపారు. కాగా ఈ దాడికి ప్రధాన కారకుడు వీరరాఘవరెడ్డిని ఏరోజు ఉదయం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. 2022లో వీరరాఘవరెడ్డి అనే వ్యక్తి 'రామరాజ్యం' పేరుతో ఓ సైన్యాన్ని నిర్మించాడు. దీని గురించి సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెడుతూ.. రామరాజ్యం సైన్యం లో చేరాలంటూ ఓ రిక్రూట్మెంట్ నోటిఫికేషన్ ను నెట్టింట్లో విడుదల చేశాడు. వసతితో పాటు రూ. 20 వేల జీతం ఇస్తానని ఆ ప్రకటనలో పేర్కొన్నాడు. ఇది సోషల్ మీడియాలో తెగ వైరల్ అవడంతో పలువురు యువతీ యువకులు ఈ సైన్యంలో చేరినట్టు పోలీసులు పేర్కొన్నారు.

ఈ క్రమంలో తన సైన్యానికి నిధులు ఇవ్వాలని, భక్తులను తమ ఆర్మీలో చేర్పించాలని గుడి ప్రధాన అర్చకులు రంగరాజన్ ఇంటికి వెళ్లి కోరగా ఆయన దానికి తిరస్కరించారు. దీంతో ఆగ్రహించిన వీరరాఘవరెడ్డి అతని అనుచరులు రంగరాజన్, అతని కుమారున్ని కొట్టారు. కాగా ఈ ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి రంగరాజన్ కు ఫోన్ చేసి మాట్లాడారు. ధైర్యంగా ఉండాలని, ప్రభుత్వం తగిన భద్రత కల్పిస్తుందని హామీ ఇచ్చారు. నిందితులను ఎవరైనా సరే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షిస్తామని తెలియజేశారు. ఇక బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్వయంగా రంగరాజన్ ఇంటికి వెళ్లి ఆయనను ఓదార్చారు. బీజేపీ కేంద్రమంత్రి బండి సంజయ్ ఫోన్‌లో పలకరించారు.

# 10 నెలలు రీజనబుల్ టైం కాదా?

- ఇంకెన్నాళ్లు సమయం కావాలి
- దానికి డిక్షనరీలో ఏం అర్థం ఉందో చెప్పాలి
- స్పీకర్ తీరుపై సుప్రీంకోర్టు ఆగ్రహం
- ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై వాదనలు
- 18వ తేదీకి విచారణ వాయిదా

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

కాంగ్రెస్ పార్టీలో చేరిన ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని కోరుతూ బీఆర్ఎస్ దాఖలు చేసిన పిటిషన్లపై సుప్రీంకోర్టులో సోమవారం విచారణ జరిగింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తోపాటు ఆ పార్టీ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సైతం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని కోరుతూ సుప్రీం కోర్టులో మూడు వేర్వేరు పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ పిటిషన్లపై జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ కే.వినోద్ చంద్రన్ ద్విసభ్య ధర్మాసనం విచారణ చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో కేటీఆర్ తరపు న్యాయవాది వాదనలు వినిపించారు. బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొంది.. కాంగ్రెస్ పార్టీ తరఫున ఎంపీగా పోటీ చేశారని మాజీమంత్రి దానం నాగేందర్‌ను ఉద్దేశించి కేటీఆర్ తరపు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అలాగే మిగిలిన 9మంది ఫిరాయింపు ఎమ్మెల్యేలపైనా వాదనలు వినిపంచారు. వీరందరిపై అనర్హత వేటు వేసేలా స్పీకర్‌కు అధికారాలు ఇవ్వాలని కోరారు.

**అది రీజనబుల్ టైం కాదా?**

మరోవైపు ప్రభుత్వం తరపు న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించారు. ఎమ్మెల్యేలపై అనర్హతకు రీజనబుల్ టైమ్ కావాలని ధర్మాసనాన్ని కోరారు. స్పీకర్‌తో చర్చించి కోర్టుకు వివరాలను అందిస్తామని వివరణ ఇచ్చారు. ముకుల్ రోహత్గీ తరపు వాదనలు విన్న ద్విసభ్య ధర్మాసనం అసహనం వ్యక్తం చేసింది. ఇప్పటికే 10 నెలల సమయం గడిచిందని.. అది రీజనబుల్ టైం కాదా అని ప్రశ్నించింది. తమ నిర్ణయాన్ని తెలిపేందుకు మరో నాలుగైదు రోజులు సమయం ఇవ్వాలని న్యాయవాది ముకుల్ రోహత్గీ కోరారు. దీంతో తదుపరి విచారణను ధర్మాసనం ఈ నెల 18కి వాయిదా వేసంది.

**ఇంకెంత సమయం కావాలి?: ధర్మాసనం అసహనం**

పార్టీల ఫిరాయింపులకు సంబంధించి హైకోర్టు ఆదేశాల మేరకు ఇప్పటికే ఎమ్మెల్యేలకు నోటీసులు సైతం ఇచ్చామని తెలంగాణ ప్రభుత్వం తరపు న్యాయవాది ముకుల్ రోహత్గీ సుప్రీంకోర్టు ద్విసభ్య ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. అంతేకాదు ఇందుకు తగిన సమయం ఇవ్వాలని కోరారు. దీంతో ద్విసభ్య ధర్మాసనం మీ దృష్టిలో తగిన సమయం అంటే ఎంత? అంటూ ప్రశ్నించింది. రీజనబుల్ టైమ్ అంటే మహారాష్ట్ర తరహాలో శాసనసభ గడువు ముగిసే వరకునా అంటూ తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. దీంతో అసెంబ్లీ స్పీకర్‌ను అడిగి నిర్ణయాన్ని కోర్టుకు విన్నవిస్తామని ప్రభుత్వం తరపు న్యాయవాది ముకుల్ రోహత్గీ తెలియజేశారు. ఎంత సమయం కావాలో స్పీకర్‌ను కనుక్కుని తెలియజేయాలని ప్రభుత్వం తరపు న్యాయవాది ముకుల్ రోహత్గీకి జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ జార్జి మైస్‌ల ధర్మాసనం ఆదేశించింది. అనంతరం తదుపరి విచారణను వచ్చే వారానికి వాయిదా వేసింది.

# అవినీతికి మారు పేరు ఎర్రబెల్లి

- స్థానిక ఎన్నికల వేళ మాజీ మంత్రికి బిగ్ షాక్
- పాలకుర్తిలో బీఆర్ఎస్‌కు మరో ఎదురుదెబ్బ
- వరుసగా పార్టీ వీడుతున్న నేతలు
- నిన్న జడ్పీ కోఆప్షన్ సభ్యులు, నేడు జిల్లా నాయకుడు
- ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక
- అనుచరుల పార్టీ మార్పుతో అయోమయంలో ఎర్రబెల్లి





**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

స్థానిక ఎన్నికలకు సమయం దగ్గరపడుతున్న వేళ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు బిగ్ షాక్ తగిలింది. పాలకుర్తి నియోజకవర్గంలో బీఆర్ఎస్ నేతలు వరుసగా పార్టీని వీడుతుండటంతో ఎర్రబెల్లికి దెబ్బ మీద దెబ్బ పడుతోంది. మొన్న జడ్పీ కోఅప్షన్ సభ్యులు ఎండీ మాదర్ బీఆర్ఎస్‌ను వీడగా నేడు జిల్లా నాయకులు బిల్లా సుధీర్ బీఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్‌లో చేరారు. అనుచరుల పార్టీ మార్పుతో ఎర్రబెల్లి అయోమయంలో పడ్డారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అనుచరుడు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు బిల్లా సుధీర్ రెడ్డి పార్టీకి రాజీనామా చేసి, తన అనుచరులతో కలిసి సోమవారం నాడు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఝాన్సీ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. గాంధీభవన్‌లో ఈ చేరిక కార్యక్రమం జరిగింది. మాజీ పార్లమెంట్ సభ్యులు టీ పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ అజారుద్దీన్, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి సమక్షంలో బిల్లా సుధీర్ రెడ్డి, రైతు కోఆర్డినేటర్ ఆకుల సురేందర్ రావుకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.

**ఎర్రబెల్లి మోసగాడు: సుధీర్ రెడ్డి**

ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గంలో అవినీతికి మారుపేరుగా నిలిచిందని, ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రజలను మోసం చేస్తూ తిరుగుతున్నారని, నమ్మిన నాయకులను వెనుక నుండి దెబ్బతీస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులను చూసి కాంగ్రెస్ పార్టీలో చేరడం సంతోషంగా ఉందని తెలిపారు. పార్టీలో అందరితో కలిసి పార్టీ అభివృద్ధి కోసం కష్టపడతానని అన్నారు.

**అవినీతిలో కూరుకుపోయిన బీఆర్ఎస్: అజారుద్దీన్**

ఈ సందర్భంగా టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ అజారుద్దీన్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయిందని, ప్రజలు మార్పు కోరుకుంటున్నారని అన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం అవుతుందని, సుధీర్ రెడ్డి, ఆకుల సురేందర్ వంటి నాయకుల చేరికతో పార్టీ మరింత బలపడుతుందని అభిప్రాయపడ్డారు.



**స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను చిత్తుచిత్తుగా ఓడించాలి: ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**

పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో విఫలమైందని, ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని అన్నారు. సుధీర్ రెడ్డి, సురేందర్ రావు వంటి నాయకుల చేరికతో నియోజకవర్గంలో పార్టీ మరింత బలపడుతుందని తెలిపారు. కొత్త పాత అని తేడా లేకుండా అందరూ కలిసి కట్టుగా పని చేసి పార్టీ ని మరింత ముందుకు తీసుకపోవాలని అన్నారు. పార్టీ లో కష్టపడ్డవారికి తగిన గుర్తింపు ఉంటుందని, వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నారు, పాలకుర్తి ప్రజలకు మా కుటుంబం అండగా ఉంటుంది అని తెలిపారు, రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ తెలిపారు, సుధీర్ రెడ్డి, సురేందర్ రావు, వంటి నాయకుల చేరికతో పార్టీకి కొత్త ఉత్సాహం వచ్చిందని తెలిపారు. పార్టీలో అందరికి సముచిత స్థానం కల్పిస్తామని అన్నారు. మా గెలుపుకోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తని కాపాడుకుంటామని, కొత్తగా చేరిన వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు, స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చూపాలని, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నాయకత్వంలో పాలకుర్తి నియోజకవర్గంలో విజయఢంకా మోగించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నియోజకవర్గ నాయకులు, రాయపర్తి మండల నాయకులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, యూత్ నాయకులు, సోషల్ మీడియా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక ఫ్రీ

తరువాయి భాగం

దిశానిర్దేశం చేశారు.


బ్లాక్ మార్కెట్‌ను అరికట్టి పేదలకు ఇసుక అందుబాటులో ఉంచాలని రేవంత్ రెడ్డి తెలిపారు. ఇసుక మాఫియాపై అధికారులు ఉక్కుపాదం మోపాలని, ఇసుక రీచ్‌ల వద్ద అధికారులు తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. ఇసుక అక్రమ రవాణా చేస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఇసుక రవాణా పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలని, ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్టవేసే బాధ్యతను కలెక్టర్లు, ఎస్పీలకు బాధ్యతలు అప్పగించాలని వెల్లడించారు.

హైదరాబాద్‌లో ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట బాధ్యతను హైడ్రాకు ఇవ్వాలని అన్నారు. అన్ని రీచ్‌ల వద్ద కెమెరాలు, సోలార్ లైట్లు ఏర్పాటు చేయాలని, ఇసుక స్టాక్ యార్డుల వద్ద కట్టుదిట్టమైన ఫెన్సింగ్ వేయాలని, ఇసుక బుక్ చేసిన 48 గంటల్లోపు వినియోగదారుడికి అందేలా చర్యలు తీసుకోవాలని, ఏరియాలవారీగా సమీప ఇసుక రీచ్‌ల నుంచి వినియోగదారుడికి ఇసుక చేరేలా సిస్టం ఉండాలన్న సీఎం వినియోగదారుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక పోర్టల్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మొదటి విడతలో భాగంగా సొంత స్థలాలు ఉన్న వారికి ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.5లక్షల చొప్పున సాయం చేస్తున్న విషయం తెలిసిందే.

ఒక్కో లబ్ధిదారుడికి ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం రూ.5లక్షలు కేటాయించనుంది. ఈ రూ.5లక్షలతోనే ఏ విధంగా ఇల్లు నిర్మించుకోవచ్చనేది ప్రయోగాత్మకంగా చూపడానికే ఇందిరమ్మ నమూనా ఇళ్లను తయారు చేస్తున్నారు. ఇంటి నిర్మాణానికి కనీసం 60 గజాల స్థలం ఉండాలని నిబంధన విధించింది. ఇందులో స్లాబ్ ఏరియా 400 చదరపు అడుగుల విస్తీర్ణం ఉంటుంది. 10.5 పొడవు, 12.5 వెడల్పుతో పడక గది నిర్మించనున్నారు. 6.9 వెడల్పు, 10 చదరపు అడుగుల విస్తీర్ణంతో వంట గది, 9 అడుగుల పొడవు, 10 అడుగుల వెడల్పుతో ముందు గది నిర్మాణం చేయనున్నారు. డాబా పైకి మెట్లు అనేది వారి ఇష్టం. దీంతో పాటు టాయిలెట్స్, సాన్నాల గది ఏర్పాటు చేయనున్నారు. ఇంటి నిర్మాణం 8 పిల్లర్లలోనే పూర్తి చేసేలా నమూనాను రూపొందించారు. సంబంధించి మ్యాప్ బట్టి లబ్ధిదారులు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను చేపట్టాల్సి ఉంది.

# వారం రోజుల్లో స్థానిక షెడ్యూల్

తరువాయి భాగం




సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు లోబడి రిజర్వేషన్లను ఖరారు చేసినట్లు సమాచారం. 50 శాతం రిజర్వేషన్లలో ఎస్సీ, ఎస్టీలవి పోనూ.. మిగతావి బీసీలకు రిజర్వు చేయాలని సిఫారసు చేసినట్లు తెలిసింది. ప్రత్యేక కమిషన్ సిఫారసు ప్రకారం పంచాయతీరాజ్ శాఖ రిజర్వేషన్లను ఖరారు చేసి..రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు త్వరలోనే వివరాలు అందించనుందని తెలుస్తోంది. అనంతరం స్థానిక ఎన్నికలకు షెడ్యూల్ విడుదల చేయనుంది ఈసీ. ఈ ప్రాసెస్ అంతా వారంలో జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేషన్ల ఖరారు కోసం ప్రభుత్వం అక్టోబరులో బీసీ కమిషన్‌కు బాధ్యతలు అప్పగించింది. అయితే బీసీలకు సమగ్ర న్యాయం జరగాలంటే సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం డెడికేటెడ్ కమిషన్ వేయాలంటూ కొందరు హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు సూచన మేరకు ప్రభుత్వం నవంబరు 4న విశ్రాంత ఐఏఎస్ అధికారి బూసాని వెంకటేశ్వరరావు నేతృత్వంలో ప్రత్యేక కమిషన్‌ను ఏర్పాటు చేసింది. ఈ కమిషన్.. బీసీ సంఘాలు, ప్రజలు, మేధావుల నుంచి విజ్ఞాపనలు స్వీకరించింది. ఉమ్మడి జిల్లాల్లో బహిరంగ విచారణలు నిర్వహించింది. నవంబరులో ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే జరిపిన ప్రణాళికాశాఖ నుంచి గ్రామాలవారీగా జనాభా వివరాలను తీసుకుంది. ఈ వివరాలను పూర్తిస్థాయిలో అధ్యయనం చేసి నివేదికను సిద్ధం చేసింది. నగరాలు, పట్టణాల్లోని బీసీ జనాభా వివరాలనూ త్వరగా ఇవ్వాలని ప్రణాళికాశాఖను కమిషన్ కోరింది. ఆ వివరాలు అందిన తర్వాత మున్సిపాలిటీలు, జీహెచ్ఎంసీలో బీసీ రిజర్వేషన్లపై అధ్యయనం మొదలుపెట్టనుంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో ముందుగా పంచాయతీలకా లేదా పరిషత్‌లకు నిర్వహిస్తారా అనే ఉత్కంఠకు తెరపడటంలేదు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ ముందుగా పంచాయతీ ఎన్నికలా.. పరిషత్ ఎన్నికలా అని ప్రకటించడంలేదు. దీంతో గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కడచూసినా పంచాయతీ, పరిషత్ ఎన్నికలపైనే చర్చ జరుగుతున్నది. అధికారులు మాత్రం రెండు ఎన్నికలకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఎలక్షన్ కమిషన్ ఎప్పుడు షెడ్యూల్ విడుదల చేసినా రంగంలోకి దిగనున్నారు. షెడ్యూల్ విడుదలైన 15 రోజుల్లోపు పోలింగ్ నిర్వహించే అవకాశం ఉంది. గతంలో మూడు విడతల్లో పంచాయతీ ఎన్నికలు జరిపారు. ఈసారి కూడా అదే రీతిన నిర్వహించనున్నట్లు తెలుస్తోంది.





# మీ సేవ వెబ్‌సైట్‌లో రేషన్‌కార్డు దరఖాస్తుల స్వీకరణ

తరువాయి భాగం

పునరుద్ధరించారు. ఫలితంగా మీ సేవ వెబ్‌సైట్‌లో కొత్త రేషన్‌కార్డులకు దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ సోమవారం సాయంత్రం మొదలైంది. రేషన్ దరఖాస్తులపై పౌర సరఫరాల శాఖ అనుసరించిన తీరుతో మూడు రోజులపాటు గందరగోళం నెలకొంది. కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు స్వీకరించేందుకు 'మీసేవ' వెబ్‌సైట్‌లో ఐచ్ఛికాన్ని(ఆప్షన్) అందుబాటులో ఉంచాలని పౌరసరఫరాల శాఖ ఫిబ్రవరి 7వ తేదీన మీసేవ అధికారులకు లేఖ రాసింది. దీంతో అదే రోజు రాత్రి నుంచి వెబ్‌సైట్‌లో సదరు ఐచ్ఛికం కనిపించింది. 8వతేదీ ఉదయం నుంచి కనిపించకపోవడం, దరఖాస్తుదారులు కేంద్రాల వద్ద బారులుదీరడంతో అయోమయం నెలకొంది. ఈ నేపథ్యంలో తాజా సమావేశంలో ఈ విషయమై పౌర సరఫరాల శాఖలో లోతైన చర్చ జరిగింది. ప్రజావాణిలో దరఖాస్తుల స్వీకరణ ఎప్పుడో మొదలై ఉండటం, క్యాబినెట్ నిర్ణయం ముందే జరగడంతో సాంకేతికంగా ఎలాంటి సమస్య రాదన్న అభిప్రాయం ఉన్నతాధికారుల్లో వ్యక్తమైంది. ఈ నేపథ్యంలో కొత్త రేషన్‌కార్డులకు దరఖాస్తులు స్వీకరించాలని మీ సేవ అధికారుల్ని పౌర సరఫరాల శాఖ ఉన్నతాధికారులు ఆదేశించారు. దీంతో సోమవారం సాయంత్రం నుంచి దరఖాస్తుల స్వీకరణను మీసేవ నిర్వాహకులు ప్రారంభించారు.
రేషన్‌కార్డుల కోసం ప్రజాపాలన/కులగణన/ లేదా ప్రజావాణిలో దరఖాస్తు చేసుకున్నవారు మళ్లీ ఇప్పుడు దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదని పౌరసరఫరాల శాఖ వర్గాలు చెబుతున్నాయి. 'ప్రజాపాలన కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను పరిశీలిస్తున్నాం. కాబట్టి వారు మళ్లీ దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదు' అని తెలిపాయి.

## దోషులుగా తేలిన నాయకులు పదవుల్లో ఉండొచ్చా?

తరువాయి భాగం



వ్యాజ్యాన్ని సోమవారం జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ మన్మోహన్‌తో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం విచారించింది. జైలు శిక్ష పూర్తయిన తరువాత ఆరేండ్ల వరకు మాత్రమే మళ్లీ పోటీ చేయకుండా ప్రజా ప్రాతినిధ్య చట్టం నిషేధిస్తున్నదని న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. ఈ వ్యాజ్యంపై అమికస్ క్యూరీగా ఉన్న సీనియర్ న్యాయవాది విజయ్ హన్సారియా స్పందిస్తూ.. దేశవ్యాప్తంగా ఎంపీలు, ఎమ్మెల్యేలపై 5 వేల క్రిమినల్ కేసులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. ప్రజాప్రతినిధులపై కేసుల విచారణను త్వరగా పూర్తి చేయాలని సుప్రీంకోర్టు పలుమార్లు చెప్పినా ఇప్పటికీ 42 శాతం మంది సిట్టింగ్ లోక్‌సభ సభ్యులపై క్రిమినల్ కేసులు పెండింగ్‌లో ఉండటం సిగ్గు పడాల్సిన అంశమని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. ప్రజా ప్రాతినిధ్య చట్టంలోని 8, 9వ సెక్షన్లపై మరో న్యాయవాది వికాస్ తన వాదనలు వినిపించారు. తీవ్రమైన నేరాల్లో దోషులుగా తేలి 23 ఏండ్ల స్వల్పకాల జైలుశిక్షను అనుభవించిన తర్వాత కూడా ఎంపీగా, ఎమ్మెల్యేగా ఎన్నికయ్యే వీలు ఈ సెక్షన్ల ద్వారా ఉందని, ఇలా జరుగుతుందని ఈ సెక్షన్లను రూపొందించినప్పుడు పార్లమెంటు అనుకొని ఉండదని పేర్కొన్నారు. ఎన్నికల సంఘం దృష్టి సారించాలి..
ఈ వాదనలపై జస్టిస్ దీపాంకర్ దత్తా స్పందిస్తూ.. 'హత్య, అత్యాచారం వంటి తీవ్రమైన నేరాల్లో దోషిగా తేలిన క్లాస్ ఫోర్ ప్రభుత్వ ఉద్యోగి మళ్లీ తన ఉద్యోగాన్ని పొందడానికి వీలు లేదు. కానీ, ఒక ఎంపీనో, ఎమ్మెల్యేనో మళ్లీ ఎన్నిక కాగలుగుతున్నారు. మంత్రి కూడా కాగలుగుతున్నారు. ప్రజా ప్రాతినిధ్య చట్టంలోని 8, 9వ సెక్షన్లను సమగ్రంగా పరిశీలిస్తాం' అని వ్యాఖ్యానించారు. కాగా, ప్రస్తుతం హత్య కేసులో దోషిగా తేలిన వ్యక్తి కూడా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ అధ్యక్షుడు కాగలుగుతున్నాడని, దీనిని నిలువరించాలని పిటిషన్‌దారు కోర్టు దృష్టికి తెచ్చారు. దీనిపై స్పందించిన జస్టిస్ మన్మోహన్.. 'ఒక దేశంగా మనం సాధించాల్సిన లక్ష్యం మీది. కానీ, అసమగ్రంగా ఒక నిర్ణయం తీసుకోవద్దు. మనం ఏదైనా లొసుగు వదిలేస్తే, ఆ తీర్పు ఎలాంటి ప్రభావం చూపదు. ప్రజలు మరింత విశ్వాసాన్ని కోల్పోతారు' అని వ్యాఖ్యానించారు. రాజకీయాలు నేరమయం కావడం చాలా పెద్ద అంశమని, ఎన్నికల సంఘం ఈ విషయంపై దృష్టి పెట్టి, మెరుగైన పరిష్కారాన్ని గుర్తించి ఉండాల్సిందని న్యాయమూర్తి అభిప్రాయపడ్డారు. ఈ వ్యాజ్యంపై మరోసారి స్పందన తెలియజేయాల్సిందిగా కేంద్ర ప్రభుత్వం, కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఆదేశిస్తూ విచారణను మార్చి 4వ తేదీకి ధర్మాసనం వాయిదా వేసింది.

## స్కిల్‌యూనివర్సిటీకి నిధులు ఇవ్వలేం

- స్పష్టం చేసిన కేంద్ర ప్రభుత్వం
- లోక్‌సభలో ప్రశ్నించిన ఎంపీ చామల
- అలాంటి స్కీమ్‌లు మా దగ్గర లేవన్న కేంద్ర మంత్రి

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నెలకొల్పుతున్న స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుకు నిధులు ఇవ్వలేమని కేంద్రం స్పష్టం చేసింది. సోమవారం లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సమయంలో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డి స్కిల్ యూనివర్సిటీ అంశాన్ని ప్రస్తావించారు. ముఖ్యంగా విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ అందించి ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్‌లో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తోందని ఎంపీ తెలిపారు. అయితే ఇందుకోసం తగిన నిధులు సమకూర్చే ప్రతిపాదన ఏదైనా కేంద్ర ప్రభుత్వం నుంచి ఉందా? అని ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ప్రశ్నించారు. ఎంపీ చామల ప్రశ్నకు బదులిచ్చిన కేంద్ర మంత్రి జయంత్ చౌదరి.. స్కిల్ యూనివర్సిటీకి తాము నిధులు ఇవ్వలేమని స్పష్టం చేశారు. స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసే స్కీమ్‌ఏదీ కూడా కేంద్రం పరిధిలో లేదని ఆయన స్పష్టం చేశారు. అయితే ఇతర స్కీమ్లు ద్వారా క్రెడిబిలిటీ కలిగిన సంస్థలకు సహకారం అందిస్తామని కేంద్రమంత్రి తెలిపారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
మంగళవారం,
11.02.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com


vishalabharathi Telugu Daily


## మూడు స్థానాలకు 140 నామినేషన్లు




తరువాయి భాగం

కరీంనగర్ ఉపాధ్యాయ నియోజకవర్గం నుంచి 17 మంది 38 సెట్ల నామపత్రాలు దాఖలు చేశారు. మంగళవారం వీటిని పరిశీలించనున్నారు. ఉపసంహరణకు ఈ నెల 13 వరకు గడువు ఉంది. ఫిబ్రవరి 27న పోలింగ్ నిర్వహించనున్నారు. ఆ రోజు ఉదయం 8.00 గంటల నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు ఈ ఎన్నికల పోలింగ్ నిర్వహిస్తారు. మార్చి 3న ఎన్నికల ఫలితాలను ప్రకటిస్తారు.







# స్థానిక సంస్థల ఎన్నికల్లో..కష్టపడ్డ కార్యకర్తలకే ప్రాధాన్యం

- ఎమ్మెల్సీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులదే విజయం
- ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- పాలకుర్తి ఎమ్మెల్యే ఎమ్మెల్యే యశస్విని రెడ్డి
- సోమేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు

విశాలభారతి, పాలకుర్తి

కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకే ప్రాదేశిక ఎన్నికలతో పాటు, స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రాధాన్యం ఇచ్చి గెలిపించుకుంటామని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఎమ్మెల్సీ ఎన్నికలు, ప్రాదేశిక, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించాలని కోరుతూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే ఎమ్మెల్సీ తో పాటు, ప్రాదేశిక, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తాయని తెలిపారు. మొదటినుండి అనేక ఆటుపోట్లను ఎదుర్కొంటూ, కాంగ్రెస్ పార్టీ జెండా మోసి తనను ఎమ్మెల్యేగా గెలిపించుకున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకే మొదటి ప్రాధాన్యం ఇచ్చి గెలిపించుకుంటామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన కార్యకర్తలను గెలిపించుకొని వారి రుణం తీర్చుకుంటానని భరోసా ఇచ్చారు. రాష్ట్రం అప్పుల ఊబిలో ఉన్నప్పటికీ ధైర్యసహసాలతో సీఎం రేవంత్ రెడ్డి సంక్షేమ పథకాల అమలులో పారదర్శకంగా ప్రజలకు పరిపాలన అందిస్తున్నారని తెలిపారు. పదేళ్లలో చేయలేని రుణమాఫీని ఒక్క ఏడాదిలో చేసిన ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి దక్కిందన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గ్రామీణ ప్రాంతాల్లో గడపగడపకు తీసుకెళ్లి ప్రజలను చైతన్య చేసే విధంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సైనికుల వలె పనిచేయాలని పిలుపునిచ్చారు. పేద ప్రజలు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలను గుండెల్లో పెట్టుకున్నారని, ఆ పథకాలే ఎమ్మెల్సీ అభ్యర్థితో పాటు ప్రాదేశిక, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తాయని తెలిపారు. కార్యకర్తలు అందరూ సమన్వయంతో పని చేసినప్పుడే ప్రతిపక్షాల గుండెల్లో రైళ్లు పరుగెడుతాయని, సమన్వయంతో పని చేసేందుకు పటిష్టమైన ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, మాజీ ఎంపీపీ గడ్డం యాక సోమయ్య, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు గోనె మహేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ పోగు శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి పట్టణ అధ్యక్షుడు కమ్మగాని నాగన్న గౌడ్, జిల్లా నాయకులు మొలుగూరి యాకయ్య గౌడ్, బొమ్మగాని భాస్కర్ గౌడ్, పెనుగొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.






# రేవంత్ మళ్లీ గెలిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటా

- దమ్ముంటే కొడంగల్‌లో రాజీనామా చెయ్
- మళ్లీ 50 వేల మెజారిటీ వస్తే రాజకీయాలు వదిలేస్తా
- సీఎంకు కేటీఆర్ సంచలన సవాల్
- కేసీఆర్ తీసిపెట్టిన రైతుబంధు డబ్బులే తప్ప కాంగ్రెస్ ఒక్క రూపాయీ ఇవ్వలే
- స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలని వ్యాఖ్య



విశాలభారతి, స్టేట్ బ్యూరో:

రైతులతోపాటు ప్రజలందరికీ మోసం చేసిన రేవంత్ రెడ్డి కొడంగల్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీమంత్రి కేటీఆర్ డిమాండ్ చేశారు. కొడంగల్ ఉప ఎన్నికలో రేవంత్ రెడ్డి మళ్లీ గెలిస్తే తాను రాజకీయ సన్యాసం తీసుకుంటానని కేటీఆర్ సంచలన ప్రకటన చేశారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి పాలనపై కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కొడంగల్ నియోజకవర్గం కోస్గిలో సోమవారం బీఆర్ఎస్ పార్టీ నిర్వహించిన రైతు ధర్నాలో మాజీ మంత్రి కేటీఆర్ మాట్లాడారు. 'రేవంత్ రెడ్డి అయన అల్లుడికి భూములు ఇవ్వడానికి లగచర్ల, హకీంపేట రైతులను ఇబ్బందులు పెడుతున్నాడు ఇల్లు దాటని లంబాడి ఆడబిడ్డలకు ఇబ్బందులు పెడితే, ఢిల్లీకి వెళ్లి సమస్యలు చెప్పుకున్నారు' అని కేటీఆర్ వివరించారు.
'అందరూ సంతోషంగా ఉన్నారని రేవంత్ రెడ్డి అంటున్నాడు కదా. రేవంత్ రెడ్డి దమ్ముంటే రాజీనామా చెయ్. మేము ఎవరం ప్రచారం చేయం. కొడంగల్‌లో రేవంత్ రెడ్డిని చిత్తు చిత్తుగా ఓడించడం ఖాయం. కొడంగల్ ఎమ్మెల్యేగా రేవంత్ రెడ్డి దమ్ముంటే రాజీనామా చేసి ఎన్నికలకు రావాలి. కొడంగల్‌లో రేవంత్ రెడ్డి గెలిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటా. ఈసారి పట్నం నరేందర్ రెడ్డి 50 వేల ఓట్ల మెజారిటీతో గెలుస్తారు' అని కేటీఆర్ ప్రకటించారు. అడ్డిమారు గుడ్డిదెబ్బ మాదిరి రేవంత్ రెడ్డి గెలిచాడని తెలిపారు. ఈ రాష్ట్రాన్ని ఒక దుర్యోధనుడు (రేవంత్ రెడ్డి) పరిపాలిస్తున్నాడని కేటీఆర్ వివరించారు. కొడంగల్‌లో కురుక్షేత్ర యుద్ధం జరుగుతోందని చెప్పారు. '14 నెలల పరిపాలనలో రేవంత్ రెడ్డి ఎనుముల అన్నదమ్ములు , అల్లుడు, అదానీ కోసం పని చేస్తున్నాడు. టకిటకిమని రైతు భరోసా పడలేదు . టక్కుటక్కుమని తులం బంగారం ఇవ్వలేదు.



రేవంత్ రెడ్డి అల్లుడు ఫార్మా కంపెనీ కోసం లగచర్ల భూములు గుంజుకునేందుకు సిద్ధం అయ్యాడు. అడ్డుకున్నందుకు 40 మంది రైతులను జైల్లో పెట్టాడు' అని రేవంత్ రెడ్డిపై కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు.

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

మంగళవారం,
11.02.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## తక్షణమే జనగణన చేపట్టాలి

విశాలభారతి, నేషనల్ బ్యూరో:వీలైనంత త్వరగా జనగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని కాంగ్రెస్ రాజ్యసభ ఎంపీ సోనియా గాంధీ డిమాండ్ చేశారు. జనగణన జరగకపోవడం వల్ల దేశంలో దాదాపు 14 కోట్ల మంది ప్రజలు జాతీయ ఆహార భద్రతా చట్టం ప్రయోజనాలను కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు రాజ్యసభలో జీరో అవర్‌లో సోనియా గాంధీ తొలిసారి మాట్లాడారు. స్వతంత్ర భారత దేశ చరిత్రలో మొదటిసారి పదేళ్లకు ఒకసారి చేపట్టే జనగణన నాలుగేళ్లు ఆలస్యం అయ్యిందని సోనియా గాంధీ తెలిపారు. "2021కల్లా జనగణన చేపట్టాల్సి ఉంది. కానీ ఇప్పటికీ జనగణన ఎప్పుడు జరుగుతుందో స్పష్టత లేదు. బడ్జెట్ కేటాయింపులు చూస్తే ఈ ఏడాది కూడా జనగణన జరగదని అర్థమవుతోంది. జనగణన జరగకపోవడం వల్ల 14 కోట్ల మంది అర్హతగల భారతీయులు జాతీయ ఆహార భద్రతా చట్టం కింద వారికి లభించాల్సిన ప్రయోజనాలను కోల్పోతున్నారు. జనగణనను వీలైనంత త్వరగా పూర్తి చేయడానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇవ్వాలి. అర్హులైన వారందరికీ జాతీయ ఆహార భద్రతా చట్టం కింద ప్రయోజనాలు అందేలా చూడాలి. ఆహార భద్రత ఒక ప్రత్యేక హక్కు కాదు. ఇది ప్రాథమిక హక్కు" అని సోనియా గాంధీ వ్యాఖ్యానించారు.

# పాట చిత్రీకరణను క్లాప్ కొట్టి ప్రారంభించిన ఎమ్మెల్యే



**దేవరుప్పల, విశాలభారతి:** కెఎమ్ టివి వ్యవస్థాపకులు ఖాసిం నిర్వహణలో రూపొందుతున్న అమరుల యాదిలో దేవరుప్పుల మండలం,కడవెండి గ్రామంలో దొడ్డి కొమురయ్య స్తూపం ఆవరణలో పాట చిత్రీకరణ ప్రారంభోత్సవ కార్యక్రమానికి పాలకుర్తి నియోజక వర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ముహూర్తపు క్లాప్ కొట్టి షూటింగ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ప్రముఖ పాత్ర పోషించారని,1946 జూలై 4న కడవెండి గ్రామంలో భూస్వాముల అన్యాయాలకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో ఆయన ప్రాణాలు కోల్పోయారని,ఈ సంఘటన తెలంగాణ సాయుధ పోరాటానికి నాంది పలికిందని ,ఈ పాట ద్వారా దొడ్డి కొమురయ్య జీవితం,ఆయన పోరాట స్ఫూర్తి కొత్త తరాలకు చేరువ కానుందని,తెలంగాణ సాయుధ పోరాటంలో ఆయన చేసిన సేవలను స్మరించుకోవడానికి ఈ పాట ఒక మంచి అవకాశం అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,యువజన నాయకులు,మహిళ నాయకురాల్లు,పాట చిత్రీకరణ యూనిట్ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.



## 'పారిశుధ్య కార్మికుల సేవలు మరువలేనివి'

**తుర్కయంజాల్, విశాలభారతి:** పారిశుధ్య కార్మికుల సేవలు మరువలేనివని, వారిని సన్మానించుకోవడం గర్వకారణమని తుర్కయంజాల్ మున్సిపాలిటీ తాజా మాజీ కౌన్సిలర్ నారని కవితాశేఖర్ గౌడ్ అన్నారు. పురపాలిక పరిధిలోని పారిశుధ్య కార్మికులకు 19వ వార్డులో మున్సిపల్ కార్మికులను సన్మానించారు. అనంతరం రాష్ట్ర రోడ్డు డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా అనురాధ నారని కవితాశేఖర్ గౌడ్ మాట్లాడుతూ పారిశుధ్య కార్మికుల సేవలు మరువలేనివని అన్నారు. పట్టణ పరిశుభ్రత, స్వచ్ఛతను ముందుంచడంలో కార్మికులదే సింహభాగమన్నారు. అలాంటి కార్మికులకు తోచిన సాయం చేయడంలో ఎంతో ఆనందం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దాసరి సుధాకర్ రెడ్డి, రావుల వీరేశం, దాసరి కృష్ణా రెడ్డి, వెంకటేష్ చారి, నాగిరెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, మున్సిపల్ జవాన్ రవి తదితరులు పాల్గొన్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చూపాలి

- పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి

**తొర్రూరు, విశాలభారతి:** స్థానిక సంస్థల ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ అన్ని స్థానాలను గెలిచి సత్తా చూపాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని వెంకటాపురం గ్రామంలో ముఖ్య కార్యకర్తలతో నిర్వహించిన ముఖాముఖి నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రజలను పట్టించుకోలేదని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోని పేద ప్రజలకు అన్ని విధాలుగా న్యాయం జరుగుతుందని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ప్రతి అర్హునికి ప్రభుత్వ పథకాలు అందుతాయి అన్నారు.బిఆర్ఎస్ నాయకులు ప్రజలను మోసం చేస్తూ తిరుగుతున్నారని, పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే అన్ని విధాలుగా అభివృద్ధి జరుగుతుందన్నారు. రుణమాఫీ చేసిన ఘనత ప్రజా ప్రభుత్వానికి దక్కిందన్నారు. 200 యూనిట్ల ఉచిత కరెంటు అందిస్తున్న ఘనత ప్రజా ప్రభుత్వానికి దక్కిందన్నారు. సమావేశంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతిరెడ్డి,టిపిసిసి మాజీ సభ్యులు ముత్తినేని సోమేశ్వరరావు, కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ హమ్యా నాయక్,రాపాక సత్యనారాయణ,తొర్రూర్ మండల్ అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## అనాథ వృద్ధాశ్రమంలో పెద్ది కృష్ణమూర్తి గౌడ్ జన్మదిన వేడుకలు

**దేవరుప్పల, విశాలభారతి:** దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు, నిత్యం ప్రజల కోసమే తపించే నాయకుడు,కార్యకర్తలకు నేనున్నానంటూ ధైర్యం చెప్పే సేవకుడు,దేవరుప్పుల పిఏసిఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్ జన్మదినం సందర్భంగా దేవరుప్పుల మండలం, సీతారాంపురం గ్రామంలో ఉన్న అనాథ వృద్ధ శరణాలయంలో దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో కేకును కోసి,జన్మ దిన శుభాకాంక్షలు తెలిపి వృద్ధులకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేసిన దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షుడు ఉప్పుల సాయి ప్రకాష్,మండల సీనియర్ నాయకులు చిలుకూరి నరసయ్య, మాసంపల్లి మహేందర్, కొడగాని సోమ నరసయ్య,పాము యాకయ్య, చింత ఎల్లయ్య, తోటకూర రమేష్,జాటోత్ నవీన్,రుద్రోజు చారి,బట్ట అబ్బయ్య, గొడిశాల శీను, బోనగిరి శీను, కారు పోతుల సోమయ్య, పాము వెంకన్న,రెడ్డి రాజుల కిష్టయ్య,ఆడిదెల సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## వృద్ధులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ

**దేవరుప్పల, విశాలభారతి:** బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి,అన్నా అంటే నేనున్నాననే ప్రముఖ పారిశ్రామికవేత్త బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ జన్మదిన వేడుకలను శ్రీకాంత్ గౌడ్ యువసేన సభ్యుల ఆద్వర్యంలో దేవరుప్పుల మండలం,సీతారాంపురం గ్రామంలోని అనాథ వృద్ధ శరణాలయంలో వృద్ధుల మధ్య కేక్ కట్ చేసి బర్త్డే వేడుకలను ఘనంగా నిర్వహించి వృద్ధులకు బ్రెడ్లు,పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ గౌడ్ యువసేన సభ్యులు నాయకపు శేఖర్ గౌడ్,బోరేం నరేందర్ రెడ్డి, కారుపోతుల రాజు గౌడ్, బుషిగంపల మల్లయ్య గౌడ్, ఆశ్రమ నిర్వాహకులు బ్రహ్మచారి, వృద్ధులు పాల్గొన్నారు.



## బంజారా భవన్‌కి స్థలాన్ని కేటాయించాలి

**దేవరుప్పల, విశాలభారతి:** సద్గురు శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవాలకు అతిథులుగా హాజరుకావాలని,జనగామలో గిరిజన భవన్ జిఒ కాపి వచ్చింది కావున స్థలాన్ని కేటాయించాలని జనగామ నియోజకవర్గం సేవాలాల్ మహారాజ్ ఉత్సవ కమిటీ చైర్మన్ డాక్టర్.లకావత్ లక్ష్మీనారాయణ నాయక్ ఆధ్వర్యంలో జనగామ జిల్లా కలెక్టర్,అదనపు కలెక్టర్ లను మర్యాదపూర్వకంగా కలిసిన సేవాలాల్ కమిటీ సభ్యులు. జనగామ జిల్లా కేంద్రంలోని జూబ్లీ ఫంక్షన్ హాల్ లో ఫిబ్రవరి 15వ తేదీన నిర్వహించనున్న లంబాడి బంజారా గిరిజనుల ఆరాధ్య దైవం సద్గురు శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవాలకు అతిథులుగా హాజరుకావాలని కోరుతూ జనగామ నియోజకవర్గ సేవాలాల్ మహారాజు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ గారికి మరియు అదనపు కలెక్టర్ గారికి మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ అజ్మీర స్వామి నాయక్,కోశాధికారి దారవత్ శంకర్ నాయక్,డాక్టర్.బాలాజీ నాయక్,మాజీ ఎంపీపీ గోవర్ధన్ నాయక్,ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు లాకావత్ నరేష్ నాయక్,యూత్ అధ్యక్షులు కొర్ర రాజేందర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.



## టోల్గేట్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

**నేరేడుచర్ల, విశాలభారతి:** మండల పరిధిలోని చిల్లేపల్లి టోల్గేటు యాజమాన్యం యొక్క నిర్లక్ష్య వైఖరి ని నిరసిస్తూ, వారిపై తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ, సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నేరేడుచర్ల తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, అనంతరం వినతిపత్రం ఇచ్చిన సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు మాట్లాడుతూ టోల్గేట్ ఏర్పాటు చేసిన నాడు నాకీ యాజమాన్యం మరియు ఆనాటి ప్రజాప్రతినిధులు స్థానికులకు టోల్ ఫ్రీజ్ ఉండదని బహిరంగంగా ప్రకటించారని, ఇప్పుడు ఆ నిబంధనలను ఎందుకు అతిక్రమించారో ప్రజలకు తెలియజేయాలని కోరారు. కార్యక్రమంలో మండల సిపిఐ కార్యదర్శి యల్లబోయిన సింహాద్రి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ లక్ష్మి, ఏఐటీయూసీ మండలాధ్యక్షుడు ఊదర వెంకన్న, ఏఐఎస్ఎఫ్ నాయకుడు కొమ్రరాజు వెంకట్ పాల్గొన్నారు.



## వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపడుతున్నాం

- ఎంపీఓ వెంకటేశ్వరరావు
- మిషన్ భగీరథ-గ్రిడ్ ఏఇ లక్ష్మి
- ఆర్ డబ్ల్యూ ఇన్ట్ర ఏఇ ప్రవీణ్

**పినపాక, విశాలభారతి:** వేసవిలో ప్రజలకు త్రాగునీటి సమస్యలు తలేత్తకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని ఎంపీ ఓ వెంకటేశ్వరరావు తెలిపారు. సోమవారం నాడు వారు మండలంలోని అన్ని గ్రామాలలో తిరిగి వాటర్ ట్యాంకులను సందర్శించారు, సెక్రటరీలు తమ తమ పరిధిలో నీటి ఎద్దడి ఉన్న గ్రామాలను గుర్తించాలని ఆదేశించారు. అనంతరం గ్రిడ్ ఏఇ లక్మి మాట్లాడుతూ అన్నీ గ్రామ పంచాయతీలలో పరిధిలో ప్రజలకు త్రాగునీరు (మిషన్ భగీరథ) ద్వారా అందించడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నాం అని అన్నారు. మండలం లో ఎక్కడైనా నీటి కొరత తలెత్తితే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిరంతరం తాగునీటిని సరఫరా చేస్తామన్నారు. తాగునీటి సరఫరాను గ్రామాలలో నిరంతరం అందేలా చూస్తామని, త్రాగునీరుకు ఇబ్బంది లేకుండా చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ గ్రిడ్ ఏఈ లక్ష్మి, ఎంపీఓ వెంకటేశ్వర రావు, ఆర్ డబ్ల్యు ఇన్ట్రా ఏఈ ప్రవీన్, సూపర్వైజర్ సాగర్, సదా గ్రామపంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.



## విజేతలకు బహుమతులు అందజేసిన సర్కిల్ సిఐ

**శాలిగౌరారం,విశాలభారతి:** నల్గొండ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మిషన్ పరివర్తన యువతేజం కార్యక్రమంలో భాగంగా శాలిగౌరారం జడ్పీహెచ్ఎస్ లో కబడ్డీకి క్రీడోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బహుమతి ప్రధానోత్సవం సోమవారం వల్లాల ఆదర్శ పాఠశాలలో శాలిగౌరారం సర్కిల్ సిఐ కొండల్, శాలిగౌరారం ఎస్సై సైదులు పాల్గొన్నారు. కబడ్డీ క్రీడలో ప్రథమ బహుమతి పొందిన వల్లాల ఆదర్శ పాఠశాల విద్యార్థులకు 5 వేలు, మేమెంటో , ద్వితీయ బహుమతి పొందిన నేతాజీ యూత్ క్లబ్ కి 25 వందలు మెమొంటో తృతీయ బహుమతి పొందిన వల్లాల ఆదర్శ పాఠశాల విద్యార్థులకు 1500 రూపాయలు మెమొంటో లను సిఐ కొండల్ ఎస్ఐ సైదులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ కృష్ణమోహన్ , కొండారం పిడి అంజయ్య ,శాలిగౌరారం పిడి జ్యోతి ,ఆదర్శ పాఠశాల పిడి మల్లేష్ , ఉపాధ్యాయ ఉపాధ్యాయిని బృందం పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
మంగళవారం,
11.02.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com
5
vishalabharathi Telugu Daily



## ఎండి పోయిన బోరు నుండి ఎగిసిపడుతున్న గంగమ్మ

- బాలెంల గ్రామ శివారులో మాజీ సర్పంచ్
- మారేపల్లి ప్రభాకర్ వ్యవసాయ భూమిలో అరుదైన ఈ ఘటన



**సూర్యాపేట,విశాలభారతి:**
పంట సాగు కోసం ఐదు సంవత్సరాల క్రితం వేసిన బోరు కొద్ది పాటి సాగు నీరు కొంత కాలం పాటు అందించినప్పటికి కొద్ది రోజుల వ్యవధిలోనే పూర్తిగా ఎండి పోయింది. ప్రస్తుతం అదే బోరు బావి నుండి గత మూడు రోజులుగా నీరు ఉబికి బోరు నుండి ఆగకుండా బయటకు వస్తుంది. ఈ ఘటన సూర్యాపేట మండల పరిధిలోని బాలెంల గ్రామ శివారులో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాలెంల గ్రామ శివారులో ఇదే గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మారేపల్లి ప్రభాకర్ కు ఐదు ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. నీటి సౌకర్యం లేకపోవడంతో ఐదు సంవత్సరాల క్రితం గ్రామానికి చెందిన గ్రామ మాజీ సర్పంచ్ పులగం స్వాతి రాఘవరెడ్డికి చెందిన శ్రీ సమ్మక్క బోర్వెల్ బండితో సుమారు 350 ఫీట్ల లోతు బోర్ వేయించడం జరిగింది. అయినప్పటికీ కొద్దిపాటి నీరు లభ్యత కావడంతో ఉన్న నీటితో పంట సాగు చేసేందుకు మోటర్ బిగించి సేద్యం మొదలు పెట్టాడు. కొద్దిపాటి నీరు కొంతకాలం పోసినప్పటికి తర్వాత పూర్తిగా ఎండిపోయింది. పూర్తిగా ఎండిపోయిన బోరు బావి నుండి గత మూడు రోజులుగా నీరు పైకి ఉబికి వస్తూ పుష్కలంగా పంట పొలానికి నీరు అందిస్తుండడంతో గ్రామస్తులు, రైతులు ఆశ్చర్యపోతున్నారు.

## గ్రామాభివృధికి 30 లక్షల నిధులు మంజూరు



**ఆమనగల్లు,విశాలభారతి :**
కడ్తాల్ మండలం ఎక్వాయిపల్లి గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవననిర్మాణ నికి 20 లక్షలు రూపాయలు మరియు ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల కింద సీసీ రోడ్డు 5.00 లక్షలు మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కోసం 5.00 లక్షల రూపాయలు మంజూరైనట్లు గ్రామ కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ సందర్బంగా స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి కి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమం లో పాలకుర్ల కరుణాకర్, సుమన్, యాదయ్య గౌడ్, మల్లేష్ గౌడ్, బాబు, రాములు, పెద్దయ్య, రాజు, మధు, శ్రీను, వెంకటేష్, సుంకయ్య, నరేష్, చెన్నయ్య చందు, శివ, మల్లమ్మ, లక్ష్మి, గౌరయ్య తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు సంస్కృతి, సంప్రదాయాలను అలవర్చుకోవాలి

**ఆమనగల్లు,విశాలభారతి:**
ప్రాథమిక విద్య స్థాయి నుంచే విద్యార్థులు సంస్కృతి, సంప్రదాయాలను అలవర్చుకోవాలని సద్గురు శ్రీ నిత్యశుద్ధానంద స్వామి క్షేత్రం శ్రీ రామదూత పీఠాధిపతులు శ్రీ శివానంద స్వామి అన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలోని శ్రీ సరస్వతి పాఠశాలలో శ్రీ అభయాంజనేయ స్వామి భజన మండలి వారి ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాల విద్యార్థులకు వేద పురాణెతిహస ప్రహేళిక (క్విజ్) కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీ శివానంద స్వామి ముఖ్య అతిథులుగా పాల్గొని పోటీలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మార్కులు, ర్యాంకులు లక్ష్యంగా సాగుతున్న విద్యార్థులకు దేశం గురించి ఆలోచించే తీరిక లేకున్నా పోతుందన్నారు. విద్యార్థుల్లో దేశభక్తిని, సంస్కృతి సంప్రదాయాలను నేర్పడానికి క్విజ్ పోటీలను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమం లో అభయాంజనేయ భక్తమండలి కార్యదర్శి దొంతు సత్యనారాయణ, అధ్యక్షుడు నారాయణ గౌడ్, దామోదర్, గౌరవ అధ్యక్షుడు బుచ్చిరాములు, సహ కార్యదర్శి బావండ్ల అంజయ్య, ఉపాధ్యక్షుడు వర్కాల యాదిరెడ్డి, చల్ల శ్రీనివాస్ రెడ్డి మరియు శ్రీ సరస్వతి శిశు మందిర్ అధ్యక్షుడు పాపిశెట్టి రాము, కార్యదర్శి చుక్క ఆనంద్, ప్రధానచార్యులు కవిత, గుర్రం భద్రయ్య, నాయనాచారి, మంచుకొండ చంద్రశేఖర్, అంజయ్య, వాసు, కండె లింగయ్య, గణేష్, శ్రీకాంత్, నర్సింహా తదితరులు ఉన్నారు.

## వైభవంగా శ్రీశ్రీశ్రీ బూనీల సమేత లక్ష్మీ చెన్నకేశవ స్వామి కళ్యాణం

- కళ్యాణాన్ని తిలకించేందుకు పెద్ద సంఖ్యలో హాజరైన భక్తులు
- స్వామివారికి విరాళంగా బంగారు ఆభరణాల అందజేత



**ఆమనగల్లు,విశాలభారతి :**
కడ్తాల మండల కేంద్రంలో శ్రీశ్రీశ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ తరపున వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో సోమవారం శ్రీశ్రీశ్రీ బూనీల సమేత లక్ష్మి చెన్నకేశవ స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది మండల కేంద్రంలోని లక్ష్మీ చెన్నకేశవ ఆలయంలో సోమవారం అర్చకులు, మేల్లూరి వెంకటేశ్వర శర్మ, అనువంశిక అర్చకులు అయ్యగారి వెంకటేష్, శ్రీధర్ పంతులు, శ్రీ నరసింహ మూర్తి, శ్రీమన్నారాయణ ఆధ్వర్యంలో వేదమంత్రోచరణల మధ్య స్వామి వారి కల్యాణోత్సవం వైభవపీతంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఆలయ కమిటీ అధ్యక్షుడు పాలాది ఆంజనేయులు ,టాస్క్ సిఓఓ రాఘవేందర్ రెడ్డి, కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, డిసిసిబి డైరెక్టర్ ఆమనగల్లు సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీతా నరసింహ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి, మాజీ జెడ్పిటిసి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జర్పుల దశరథ్ నాయక్, టిపిసిసి సభ్యులు శ్రీనివాస్ గౌడ్,కడ్తాల్ మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు బి. ఆనంద్, రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యుడు బాచిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ రామకృష్ణ, హాజరై స్వామి వారి కళ్యాణం లో పాల్గొన్నారు. అనంతరం మహిళలు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున స్వామి వారి కళ్యాణం తిలకించేందుకు తరలివచ్చారు. కళ్యాణానికి వచ్చిన భక్తులకు ఆలయ అభివృద్ధి కమిటీ భక్త బృందం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘాల ఐక్యవేదిక అధ్యక్షుడు ఎర్రోళ్ల రాఘవేందర్, పిఎసిఎస్ డైరెక్టర్ చేకూరి వెంకటేష్, గ్రామ పెద్దలు మిర్యాల మల్లప్ప, గూడూరు జంగారెడ్డి , సాయి రెడ్డి, వెంకట్ రెడ్డి, బాచిరెడ్డి అశోక్ రెడ్డి, గంప రాములు, గూడూరి రాములు, పత్యా నాయక్, నరేందర్ రెడ్డి, హనుమాన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

**శ్రీశ్రీశ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి కి శాశ్వత బంగారు ఆభరణాలు విరాళంగా అందజేత**
కడ్తాల్ మండల కేంద్రంలోని శ్రీ శ్రీ శ్రీ బూనీల సమేత లక్ష్మి చెన్నకేశవ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహించిన కళ్యాణంలో శాశ్వతంగా భక్తులు పెద్ద ఎత్తున బంగారు ఆభరణాలను స్వామివారికి విరాళంగా అందజేశారు. కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ 5 తులాలు బంగారు ఆభరణాలు విరాళంగా ప్రకటించారు. అదేవిధంగా డిసిసిబి డైరెక్టర్ ఆమనగల్ సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా గంప దంపతుల తరపున ఒక తులం బంగారం, అర్ధకిలో వెండిని అందజేశారు. మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి మూడు తులాల బంగారు ఆభరణాలను స్వామివారికి ప్రకటించారు. అదేవిధంగా ఐక్యవేదిక సంఘాల అధ్యక్షుడు ఎర్రోళ్ల రాఘవేందర్ రూ. 1,90,000 ముఖ ద్వారం కొరకు ప్రకటించారు. మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ స్వామి వారికి పూల అలంకరణ కోసం రూ .60,000 విరాళంగా అందజేసినట్లు ప్రకటించారు. వీరందరిని ఆలయ అభివృద్ధి కమిటీ శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారు

## ఎంపీడీవోగా పదోన్నతి పొందిన కిన్నెర యాకయ్య



**నర్సింహులపేట, విశాలభారతి:**
మండల ఎంపీఓ, ఇంచార్జ్ ఎంపీడీవోగా పనిచేస్తున్న కిన్నెర యాకయ్య. ఎంపీడీవోగా ఆదివారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఉత్తర్వులు జారీ చేశారు.ఉమ్మడి నర్సింహులపేట మండలంలో 12 సంవత్సరాలుగా పలు గ్రామపంచాయతీలకూ కార్యదర్శిగా. 2019 నుండి ఎంపీఓగా పెద్ద వంగర, చిన్నగూడూరు, నర్సింహులపేటలో సమర్థవంతంగా సేవలు అందించి. ఇటీవల ఇంచార్జ్ ఎంపీడీవోగా అదనపు బాధ్యతలు చేపట్టిన కొన్ని రోజులలోనే మండల ఆర్థిక అభివృద్ధి స్థితిగతులు తెలిసిన అధికారి మండల ఎంపీడీవోగా పదోన్నతి పొందాడంతో ఆ శాఖ ఉద్యోగులు, మండల కేంద్రంలోని స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.





## శారీరకంగా, మానసికంగా, దృఢంగా ఉండడానికి క్రీడలు చాలా అవసరం

**ఆమనగల్లు,విశాలభారతి :**
క్రీడలు మన ఆనందంగా ఉండడానికి అడుకుంటామని మెడికల్ షాప్ అసోసియేషన్ నాయకులు పాపిశెట్టి రాము అన్నారు. శారీరకంగా, మానసికంగా, దృఢంగా ఉండడానికి ఎంతగానో ఉపయోగపడుతాయని ఆయన పేర్కొన్నారు. పట్టణంలోని అమనగల్లు వాలీబాల్ ప్రీమియర్ లీగ్ ఆధ్వర్యంలో టోర్నమెంట్ నిర్వహించారు వాలీబాల్ పోటీలలో విన్నర్ గా స్టక్కర్స్ జట్టు, రన్నర్ గా లోకల్ స్టార్ జట్టులు గెలుపొందారు గెలుపొందిన జట్లకు సోమవారం మెడికల్ షాప్ అసోసియేషన్ నాయకులు పాపిశెట్టి రాము బహుమతులను అందజేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడలలో గెలుపు ఓటములు సహజమని గెలిచిన వారినిచూసి ఓడిపోయిన వారు మెళకులు నేర్చుకొని మళ్లి గెలుపొందే ప్రయత్నంచేయాలని సూచించారు. ఆటలతో దేహదారుఢ్యంతో పాటు మంచి పద్ధతులు అలవాటు పడుతాయని అన్నారు. క్రీడల వల్ల ఎంతోరాణించవచ్చని జీవితంలో క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్తు వస్తుందని రాము తెలిపారు ఈ కార్యక్రమంలో వాలీబాల్ సీనియర్ కోచ్ మనోహర్ రెడ్డి, నిర్వాహకులు లండం జగన్, పవన్ కళ్యాణ్, ఒగ్గు మహేష్, ఎనుముల రమేష్ ,కోరే మహేందర్ అర్గనైజర్లు గోరటి దేవేందర్ ,కోరే రవి ,సురేష్, చాంద్ పాషా, గౌస్ ,భరత్, మల్లేష్ ,వెంకట్, తదితరులున్నారు



## రైతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత

**ఆమనగల్లు,విశాలభారతి:**
రైతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చెప్పారు. సోమవారం కడ్తాల్ మండల కేంద్రంలో 51 మంది రైతులకు ఆయన సబ్సిడీ స్పింక్లలర్లను అందజేశారు. అనంతరం మండల కేంద్రంలోని చెన్నకేశవ స్వామి ఆలయంలో నిర్వహించిన కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతిపక్షాలు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక అసత్య ప్రచారం చేస్తున్నాయని వారి అసత్య ప్రచారాన్ని తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసి అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందిస్తామని పేర్కొన్నారు కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గీతా నరసింహ, వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి నరేష్, ఏడిఏ ఆదిలక్ష్మి, ఏవో శ్రీలత, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## సాయి మందిరంలో నూతన గోశాల పూజలు ప్రారంభం

**సూర్యాపేట, విశాలభారతి**
సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సాయి నగర్ లో గల శ్రీ సాయి సేవా సమితి ట్రస్ట్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన గోశాల పూజలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి పిసిసి డెలిగేట్, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేనారెడ్డి దంపతులు పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గోపూజ, ద్వార పూజ, కు, గోశాల ప్రవేశం, గణపతి పూజ, పుణ్యాహ వాచనం, పంచగవ్యప్రాసన దీక్ష ధారణ, అఖండ స్థాపన, వాస్తు మండపారాధన, అగ్ని మదనం, రుద్ర హోమం, వాస్తుబలి పర్యగ్నికరణ, శివపార్వతుల కళ్యాణం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గోశాలలో ఏర్పాటుచేసిన గోవులకు పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద నిర్వహించారు. వేజెండ్ల వాస్తవ్యులు బ్రహ్మశ్రీ గూడూరి గోపికృష్ణ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో శ్రీ సాయి సేవా సమితి ట్రస్ట్ అధ్యక్షులు కర్నాటి రవికుమార్, ప్రధాన కార్యదర్శి మన్నెం సదాశివ రెడ్డి,కోశాధికారి పోతుగంటి మల్లికార్జున్, మందిర అర్చకులు వలివేటి విశ్వేశ్వర శర్మ, గంగాధర శర్మ, తల్లాడ వెంకటేశ్వర్లు, మొరిశెట్టి శ్రీనివాస్, గుండా రమేష్, నరేందర్ రెడ్డి, తల్లాడ రాంప్రసన్న, పటేల్ నరసింహారెడ్డి, రవీంద్రనాథ్, సైదులు, సూర్యనారాయణ మూర్తి,నరసింహారావు, బొమ్మిడి శ్రీనివాస్, రాంబాబు, శ్రీరామ్ కృష్ణారావు పాల్గొన్నారు.

## గిరిజనుల ఇసుక సంపదను దోచుకుంటున్న ప్రభుత్వం

- ఆదివాసి సంక్షేమ పరిషత్ డివిజన్ అధ్యక్షుడు- టింగ బుచ్చయ్య ఆరోపణ



**వాజేడు, విశాలభారతి:**
మండల పరిధిలోని గిరిజన ఇసుక క్వారీ సొసైటీ అధ్యక్షులు, కార్యదర్శులు, ఈరోజు సమావేశాన్ని ఏర్పరచుకున్నారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి గిరిజన సంఘ నాయకులు ఆదివాసి సంక్షేమ పరిషత్ డివిజన్ అధ్యక్షులు టింగ బుచ్చయ్య మాట్లాడుతూ ఏజెన్సీ గిరిజన ప్రాంతాల్లో ఇసుక సొసైటీలకు రావలసిన ఒక క్యూబిక్ మీటర్ కు 450 రూపాయలు చొప్పున రెండు సంవత్సరాలుగా ప్రభుత్వం గిరిజన ఇసుక సొసైటీ డబ్బులు చెల్లించకుండా జాప్యం చేస్తుందని ఆయన అన్నారు. ములుగు జిల్లాలో గత రెండు సంవత్సరాలుగా డి.ఎల్.ఎస్.సి పెంచడం లేదని ఫారెస్ట్ అధికారులు ఇంకో సెన్సిక్ జోన్ అభ్యంతరం తెలుపుతూ ప్రవేట్ పట్టాదారులకు విచ్చలవిడిగా పర్మిషన్ ఇస్తున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులు అభివృద్ధి చెందాలంటే ఇంకో సెన్సిటివ్ జోన్ తొలగించి , గిరిజన ఇసుక సొసైటీ క్వారీలకు డి ఎల్ ఎస్ సి, పెడుతూ. ఒక క్యూబిక్ మీటర్ ఇసుక కు 450 రూపాయలు సొసైటీ లకు చెల్లించి, గతంలో నిర్వహించిన క్వారీల బిల్లులు వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీర్ల సాంబశివరావు, పెద్ది జగపతిరావు, లోడ్డిగా నరసింహారావు, చింత పూర్ణచందర్రావు, లోడిగ తాతారావు తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సైగా పదోన్నతి పొందిన యాదయ్యకు సన్మానం

**ఆమనగల్లు,విశాలభారతి:**
పట్టణంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్న యాదయ్య ఎస్సైగా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా సోమవారం స్థానిక ఎస్సై వెంకటేష్ యాదవ్ సిబ్బందితో కలిసి యాదయ్యను ఘనంగా పూలమాలలు శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఎస్సై వెంకటేష్ మాట్లాడుతూ ఎస్సైగా పదోన్నతి పొందిన యాదయ్య ఆమనగల్ పోలీస్ స్టేషన్ నుండి ఆర్ జిఐ అవుట్ పోస్టులో బదిలీపై వెళ్తున్నారన్నారు. పదోన్నతులు విధి నిర్వహణలో బాధ్యతను మరింత పెంచుతాయని పోలీస్ శాఖ గౌరవం, ప్రతిష్ట పెరిగే విధంగా బాధ్యతలు నిర్వహిస్తూ ఉన్నతాధికారుల నుండి మన్ననలు పొందాలని కోరారు.ప్రజలు పోలీసులపై వుంచిన నమ్మకానికి తగినట్లు పనిచేయడంతో పాటు, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమములో పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
మంగళవారం,
11.02.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com

vishalabharathi Telugu Daily




## ఘనంగా కుమ్మరి కుంట్ల లింగయ్య జన్మదిన వేడుకలు

**సూర్యాపేట,విశాలభారతి:**

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పబ్లిక్ క్లబ్ లో రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ వైస్ చైర్మన్ కుమ్మరికుంట లింగయ్య జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరిగినాయి. ఈ సందర్భంగా సూర్యాపేట రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు, తెలంగాణ జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పంతంగి వీరస్వామి గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మదిన వేడుకలో వీరస్వామి గౌడ్ మాట్లాడుతూ కుమ్మరి కుంట్ల లింగయ్య ముదుస్వభావి, స్నేహశీలి సంఘ సేవకుడని ,చిన్నతనం నుంచి కష్టపడి స్వయంకృషితో ఎదిగాడని కొనియాడారు. సూర్యాపేట 41 వార్డు ప్రజలతో మమేకమై ప్రజా పలు సేవా కార్యక్రమాల్లో కూడా ముందు ఉండడం గొప్ప విషయం అన్నారు. వారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో భగవంతుని ఆశీర్వాదం ఎల్లవేళలా వారికి ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రియల్ ఎస్టేట్ పట్టణ అధ్యక్షుడు జలగం సత్యం గౌడ్, జిల్లా గౌరవ సలహాదారుడు దేవత్ కిషన్ నాయక్, స్థానిక వార్డు కౌన్సిలర్ షపివుల్లా, రియల్ ఎస్టేట్ ప్రధాన కార్యదర్శి వెన్న శ్రీనివాస్ రెడ్డి, రావుల కొల్లు రాంబాబు, ప్రసాద్,జిల్లా కోశాధికారి పాల సైదులు, జిల్లా పట్టణ కార్యదర్శి అయితే గాని మల్లయ్య గౌడ్,సహాయ కార్యదర్శి ఆకుల మారయ్య గౌడ్, పట్టేటి కిరణ్ , కోడి లింగయ్య,ఖమ్మంపాటి అంజయ్య గౌడ్, సాయి, ఏలుగురి పాండు గౌడ్, సురేష్ రెడ్డి, మందాడి గోవర్ధన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుల సమస్యలు పరిష్కరించాలి



**ఆమనగల్లు,విశాలభారతి :**

వికలాంగుల సమస్యల పరిష్కారానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని బీడీఐఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పాత్లవత్ రమేష్ నాయక్ అన్నారు. సోమవారం ఏఐబీఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ రాములు నాయక్ ను సోమవారం హైదరాబాదులోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వికలాంగుల పెన్షన్, స్వయం ఉపాధి పలు సమస్యలపై ఆయనకు వినతి పత్రం అందజేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు వికలాంగుల పింఛన్‌ను రూ.6వేలకు పెంచే విధంగా కృషి చేయాలని కోరారు. అయన వెంట బీడీఐఎస్ ఉపాధ్యక్షుడు శ్రీను నాయక్, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు మురళి నాయక్ తదితరులు ఉన్నారు.

# టిఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేద్దాం

- కార్యకర్తలకు దిశానిర్దేశం చేసిన మంచి రెడ్డి కిషన్ రెడ్డి



**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**

రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ మండల కేంద్రంలోని వైఎన్ఆర్ గార్డెన్స్‌లో అబ్దుల్లాపూర్ మెట్ మండల బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా జిల్లా పార్టీ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, రాష్ట్ర పార్టీ నాయకులు క్యామ మల్లేష్ హాజరై ప్రసంగించారు. సమావేశంలో పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణ, మండల, గ్రామాల స్థాయిలో పార్టీని మరింత అభివృద్ధి చేసేందుకు చేపట్టాల్సిన చర్యలపై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ముఖ్యంగా పార్టీ విస్తరణ, ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వంపై వ్యతిరేకతను ప్రజల్లోకి తీసుకెళ్లడం వంటి అంశాలను వివరించారు.ఈ సందర్భంగా జిల్లా పార్టీ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి శూన్యమని, బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్దే ప్రజల కళ్ళముందు ఉందని అవి ప్రతి ఒక్క కార్యకర్త ఇంటింటికి వెళ్లి ప్రజలకు తెలియజేయాలని సూచించారు. పార్టీకి చెందిన ప్రతీ కార్యకర్త సమష్టిగా కృషి చేస్తే, మళ్లీ ఎలక్షన్లలో మన పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని ప్రముఖ నేతలు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై, తమ మద్దతును తెలియజేశారు. సమావేశం సజావుగా కొనసాగి, పార్టీ బలోపేతానికి సంబంధించిన అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నారు.




## ఇటుక బట్టి కార్మికులకు కుష్టు వ్యాధిపై అవగాహన

- వంగర పిహెచ్సి వైద్యురాలు డాక్టర్ రుబీనా

**విశాలభారతి, భీమదేవరపల్లి :**

వంగర పిహెచ్సి ఆధ్వర్యంలో కొప్పూర్ గ్రామంలో ఇటుక బట్టీలలో పనిచేస్తున్న కార్మికులకు డాక్టర్ రుబీనా ఆధ్వర్యంలో కుష్టు వ్యాధిపై సోమవారం అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. వలస కార్మికులకు కుష్టు వ్యాధికి కారణం మరియు వ్యాప్తి, చికిత్స అపోహలను తెలియజేశారు. కుష్టు వ్యాధిని 612 నెలల్లోపు మందులతో నయం చేయవచ్చని, అన్ని కార్పొరేషన్, ప్రభుత్వ ఆసుపత్రులలో ఉచిత చికిత్స అందుబాటులో ఉందని తెలిపారు. వంశపారంపర్యంగా ఈ వ్యాధి రాదని, సాధారణ స్పర్శ ద్వారా సంక్రమించదని అన్నారు. భేటీ బచావో, బేటీ పఢావో ఆడపిల్లను రక్షించండి, ఆడపిల్లలకు చదువు చెప్పండి బాలికల సంక్షేమం కోసం చదువు కోవడం ద్వారా బాలికల రక్షణకు సంబంధించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం స్వరూప ఆశా వర్కర్ కొమ్ముల స్వరూప, కార్మికులు పాల్గొన్నారు.



## సికింద్రాబాద్ అభివృద్ధి పనులకు కాంగ్రెస్ ప్రభుత్వంలో మోక్షం

**సికింద్రాబాద్, విశాలభారతి:**

గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నిదులు లేక కాంట్రాక్టర్లకు చేసిన పనులకు డబ్బులు ఇవ్వకుండా బిఆర్ఎస్ప్ర భుత్వంలో కాంట్రాక్టర్లు ఎంతో మంది ఆత్మహత్యలు చేసుకోవడం జరిగిందని నాయకులు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత పెండింగ్ ఉన్న పనులతో పాటు క్రొత్త పనులను చేపట్టడం జరుగుతుంది అన్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గం అభివృద్ధి కి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాంటెస్టెడ్ అభ్యర్థిఎ మ్మెల్యే అదం సంతోష్ తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి నిధులు మంజూరు చేయించడం జరిగింది అన్నారు. రాజకీయాలు ప్రక్కన పెట్టి నియోజకవర్గం అభివృద్ధి ముఖ్యం అని అదం సంతోష్ ముందుకు వెళ్లడం జరుగుతుంది కానీ తెరాస నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంనకు చెడ్డ పేరు తెచ్చే విదంగా మాట్లాడుతూ ప్రజలలో మేము చేస్తున్నాం కాంగ్రెస్ నాయకులకు ఏమి పని అని ఎ మ్మెల్యే కార్పొరేటర్ మీడియా సమావేశం లో చెప్పడం జరుగుతుంది కానీ ఎవరి డబ్బు ఎవరు అభివృద్ధి చేస్తున్నారో ప్రజలకు చెప్పవలసిన బాధ్యత మాకు ఉంది మా ప్రభుత్వం లో మేము ఇచ్చిన నిధుల అభివృద్ధి లో భాగస్వామ్యం కావడం తప్పా అని ప్రజలను అడుగుతున్నాం తెలంగాణ రాష్టాన్ని బంగారు తెలంగాణ చేస్తానని చెప్పి అప్పుల కుప్పగా చేసి రాష్ట్రంలో ఎక్కడి అభివృద్ధి అక్కడే నిలిచి పోయేలా చేసిన తెరాస నాయకులకు మాట్లాడే హక్కును ఎప్పుడో కోల్పయారని కార్పొరేటర్ ఆమెకు మాట్లాడే హక్కు కూడా లేదు ఎందుకంటే ఆమెకు ఇప్పటి వరకు వారి బడ్జెట్ లో ఒక్క రూపాయ కూడ డివిజన్ లో ఖర్చు పెట్టలేదు వారికీ బడ్జెట్ లేదు అలాంటి నాయకులు మా ప్రభుత్వం మీద మా కార్యకర్తల గురించి మాట్లాడే హక్కులేదని మా ప్రభుత్వం లో ప్రతి అభివృద్ధి కార్యక్రమం లో పాల్గొంటామని ప్రజల సమస్యల పట్లకూడా బాధ్యత వహిస్తామని తెలియచేస్తూ సోమవారం సికింద్రాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాంటెస్టెడ్ ఎ మ్మెల్యే అదం సంతోష్ ఆదేశాల మేరకు సీతాఫల్ మండి డివిజన్ లో రోడ్డు అభివృద్ధి కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు భాగస్వామ్యం కావడం జరిగింది. ఈ కార్యక్రమం లో నాయకులు మాదిరెడ్డి జలంధర్ రెడ్డి సందీప్ , అమర్నాథ్ గౌడ్, అనిల్, గుంటి కృష్ణ, బ్రహ్మాజీ, శంకర్, చక్రమ్, బబ్లు, చందర్,అనంత్ కృష్ణ,హరి, సురేష్,జగన్ రెడ్డి, వేణు, శంకర్అన్న, అశోక్ కుమార్, రాం చందర్,కుద్దుస్ ఖాన్ నరసింహ,శోభ,ఆంజనేయులు, ప్రవీణ్,అడ్డగుట్ట నాయకులు పాల్గొన్నారు.



## విద్యార్థులు సాంస్కృతి సంప్రదాయలకు పెద్దపీఠం వేయాలి

- డెరైక్టర్ ప్రొ. బి.విమల్ సుకుమార్
- ఘనంగా ట్రెడిషినల్ డే

**విశాలభారతి,ఓయూ:**

విద్యార్థులు విద్యలో రాణిస్తు విద్య క్రీడలు సాంస్కృతిక కార్యక్రమాల్లో రాణిస్తూ జీవితంలో ఆల్రౌండర్స్ గా ఎదగాలని వెస్లీ పీజీ కళాశాల డెరైక్టర్ ప్రొ. విమల్ సుకుమార్, ప్రిన్సిపల్ డాక్టర్ పి.ఎం అన్నారు. సోమవారం కళాశాల ఆధ్వర్యంలో ఆడిటోరియంలో నిర్వహించిన ఎంసీఏ విద్యార్థుల ట్రెడిషనల్ డే కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మన సంస్కృతి సాంప్రదాయాలు పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు సంస్కృతి సంప్రదాయాలతోనే దేశం అని రంగాల్లో ప్రత్యేకమైన శైలి తో ముందుకు పోతుందని కోరారు. విద్యాసంస్థల యొక్క విద్యా విధానాన్ని, సౌకర్యాల్ని , మౌలిక వస్తువుల్ని వినియోగించుకుని విద్యార్థులు రాణించాలని ఆయన చూపించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంసీఏ విద్యార్థిని విద్యార్థులు వివిధ రకాల సంప్రదాయ బద్ధమైన వస్త్రాలతో ప్రత్యేకమైన ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో విభాగం అధ్యాపకులు డా.బి. సంతోష్ కుమార్, పవన్ , రేమో నిరంజన్, కేశవ రెడ్డి ,డా.వి.ఆర్.కె. రాజు,యశ్వంత్ , లినెట్ , హేమలత, విద్యార్థులు అధ్యాపకులు ఉద్యోగులు పాల్గొన్నారు.



## లస్సి ఫ్రాంచైజీ షాప్‌ను పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

- ప్రారంభించిన 44 వ వార్డు మాజీ కౌన్సిలర్ కక్కిరేణి శ్రీనివాస్.

**సూర్యాపేట,విశాలభారతి:**

సూర్యాపేట జిల్లా కేంద్రం లోని స్థానిక 44 వ వార్డు ఎం జి రోడ్ లో ఐసిఐసిఐ బ్యాంకు ఎదురుగా లస్సి షాప్ ఫ్రాంచైజీ ని మాజీ కౌన్సిలర్ కక్కిరేణి శ్రీనివాస్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ ప్రజలకు ఆరోగ్య కరమైన, తాజా పానీయాలను అందించాలని నిర్వాహకులకు సూచించారు. అంతే కాకుండా ఈ లస్సి షాప్ లో స్వీట్ లస్సి, సాల్టెడ్ లస్సి, లస్సి విత్ ఐస్క్రీం, అన్ని రకాల ఫ్రూట్ జ్యూస్ లు , అన్ని రకాల ఐస్ క్రీమ్ లు లభిస్తాయని నిర్వాహకులు రమేష్ తెలిపారు. ఇట్టి అవకాశాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగ పరుచుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో లక్ష్మన్,నాగరాజు ,దయాకర్, వెంకటేష్,ఏడుకొండలు, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

## మండలములో అడిషనల్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

- తప్పులు లేకుండా రేషన్ కార్డు ఎంట్రీలు నమోదు చేయండి
- గురుకులాల్లో మెనూ ప్రకారం వంటలు అందించాలి
- అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి



**విశాలభారతి, భీమదేవరపల్లి :**

మండల కేంద్రంలో అడిషనల్ కలెక్టర్ ఏ వెంకట్ రెడ్డి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా రేషన్ కార్డ్ డేటా, నమోదు వివరాలు తప్పులేకుండా ఆన్‌లైన్‌లో ఎంట్రీ చేయాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి అన్నారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో రేషన్ కార్డ్ లబ్ధిదారులు అధికారులకు సమర్పించిన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్న ప్రక్రియను ఆయన పరిశీలించారు. అనంతరం వంగర పీవీ రంగారావు గురుకులాన్ని, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం తనిఖీ చేశారు. పాఠశాలలో వంటకాలను, వంటగది, చేతులు కడుక్కునే ప్రదేశం శుభ్రంగా ఉండాలని ఆదేశించారు. అనంతరం ప్రిన్సిపాల్ తో విద్యాభివృద్ధికి పాటుపడుతూ, ఆహారాన్ని రుచికరంగా వండించాలని తెలిపారు. విద్యార్థులతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా మెనూ, వంటకాలు గూర్చి తెలుసుకొని పరిశీలించారు.

## మామిడి రైతులు పెట్టుబడి ఖర్చు తగ్గించుకోవాలి

- మామిడి తోట యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన
- జిల్లా ఉద్యానవన అధికారి వెంకటేశం



**విశాలభారతి, భీమదేవరపల్లి :**

హనుమకొండ జిల్లా ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని మాణిక్యపూర్ గ్రామంలో మామిడి రైతులకు ప్రస్తుతం "మామిడి తోటలో చేపట్టవలసిన సమగ్ర యాజమాన్య పద్ధతులపై అవగాహన" కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన వన అధికారి వెంకటేశం మాట్లాడుతూ, మామిడి రైతులు పంటపై పెట్టుబడి ఖర్చు తగ్గించుకోవాలని సూచించారు. మామిడి 7పంటలో సస్య రక్షణ, యాజమాన్య పద్ధతులపై రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ టెక్నికల్ ఆఫీసర్ రాకేష్, డిహెచ్ఓ సుస్మిత, ముల్కనూర్ సొసైటీ వ్యవసాయ అధికారులు సంగ శ్రీనివాస్, స్వామి రావు, అచ్యుతరెడ్డి, అర్జున్, సాయికిరణ్, కే ఎన్ బయో కంపెనీ డిఎం రంజిత్, ఫీల్డ్ ఆఫీసర్లు రవివర్మ, అరుణ్, ఏఈఓ నాగరాజు రైతులు పాల్గొన్నారు.



## నియో లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో సైన్స్ ఫెర్ ప్రదర్శన

**ఆర్మూర్ ,విశాలభారతి:**

నందిపేట్ మండల కేంద్రంలోని నియో లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో సోమవారం సైన్స్ ఫెయిర్ ను ప్రదర్శించారు.త్వరలో రాబోతున్న నేషనల్ సైన్స్ డే ని పురస్కరించుకొని కలం ఇనిస్ట్యూట్ ఆఫ్ యూత్ ఎక్స్లెంట్ వారి సహకారంతో డి ఆర్ డి ఓ, ఇస్రో లలో తయారైన మీ సైల్స్, సాటిలైట్స్, మాంగల్యాన్, ఆర్యభట్ట బ్రహ్మోస్, చంద్రయాన్ ఇలా దాదాపు 20 మోడల్స్ లను నియో లిటిల్ ఫ్లవర్ పాఠశాలఆవరణలో విద్యార్థులు సందర్శించారు. ఇట్టి కార్యక్రమన్ని మండల విద్య శాఖ అధికారి అవదుత.గంగాధర్ ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక భారతీయుడు సైంటిస్ట్ కావాలని ఉద్దేశంతో విద్యార్థి దశ నుంచి అలవర్చుకోవాలి. డి ఆర్ డి ఓ, ఇస్రోలా పనితనాన్ని విద్యార్థులకు వివరించి వారి యొక్క మేధాశక్తిని ఆలోచనలను పెంచాలని. సూచించారు. ఇటువంటి ఎక్స్పోలను విద్యార్థులకు ప్రదర్శించడం శాస్త్రీయంగా ఉపయోగపడుతుందని అన్నారు. శాటిలైట్ ,మిసైల్ తయారుచేయడంపై విద్యార్థులకు ఆసక్తి కలుగుతుందని అన్నారు. ప్రత్యక్షంగా చూసిన అనుభవం కలుగుతుంది. రక్షణ మంత్రిత్వ శాఖ సలహాదారుడు డాక్టర్ సతీష్ రెడ్డి స్ఫూర్తితో తెలంగాణలో వందరోజుల కార్యక్రమం లో భాగంగా నియో లిటిల్ ఫ్లవర్ పాఠశాలలోనిర్వహించారు. ఇట్టి అవకాశాన్ని వివిధ పాఠశాల ల విద్యార్థిని, విద్యార్థులు మరియు యువతీ యువకులు వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్మ రాష్ట్ర సెక్రెటరీ రమేష్,నియో లిటిల్ ఫ్లవర్ కరస్పాండెంట్ గోజూరి అరుణ్ కుమార్,నిజామాబాద్ రవి పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ సరళ మహేందర్ రెడ్డి, శ్యామ్, సాగర్,చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
మంగళవారం,
11.02.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



# కోళ్ళు చనిపోతే వెటర్నరీ వైద్యులను సంప్రదించాలి

- రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి



**ఇబ్రహీంపట్నం,విశాలభారతి**

ప్రక్క రాష్ట్రంలో ఫౌల్ట్రీలలో బర్డ్ ఫ్లూ వ్యాధి సోకుతున్నందున కోళ్ల ఫారాల యజమానులు గుర్తుతెలియని బర్డ్స్ చనిపోతే వెంటనే సంబంధిత వెటర్నరీ దవఖానాలో సమాచారం అందించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి తెలిపారు. సోమవారం కలెక్టరేట్ లో ప్రజావాణి కార్యక్రమంలో వెటర్నరీ అధికారి బర్డ్ ఫ్ల్యూ వ్యాదిపై ప్రభుత్వం ముందు జాగ్రత్తగా చర్యలు తీసుకోవాలని సూచించారు. కలెక్టర్ నారాయణ రెడ్డి జిల్లాలోని కోళ్ళ ఫారాల యజమానులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. వెటర్నరీ సిబ్బంది కోళ్ళ ఫారాలకు వచ్చినప్పుడు సహకరించి వారికి, ఏదేని కోళ్ళ ఎక్కువ మొత్తంలో చనిపోతో వెంటనే సమాచారం అందించాలని అన్నారు. ఎక్కడైన కోళ్ళు వ్యాధిసోకి చనిపోతే వాటిని పాతిపెట్టి, బయో కెమికల్ పౌడర్ చల్లాలని, ఇంకా వేరే కోళ్ళ ఫారాలకు సోకకుండా నివారించాలని తెలిపారు. మన రాష్ట్రంలోని ఖమ్మంలో బర్డ్ ఫ్లూ వ్యాధి సోకినందున జిల్లాలోని పౌల్ట్రీ యజమానులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## శివాజీ విగ్రహానికి విరాళం అందజేత



**ఆర్మూర్,విశాలభారతి:**

నందిపేట్ మండలంలోని బజార్ కొత్తూరు గ్రామంలో చత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న చత్రపతి శివాజీ విగ్రహానికి నందిపేట్ మండల బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మచ్చర్ల సాగర్ రూ. 50,111 విరాళాన్ని సోమవారం చత్రపతి శివాజీ యూత్ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బాబు రాజ్, ముత్యం, మోగులాజి, శ్రీనివాస్, గణేష్, గాండ్లసంతోష్, సాగర్, సందీప్, నరేష్, హరీష్, నరేందర్, అరవింద్, అజయ్, అభి నరేంద్ర, సురేష్, గోపు శీను తదితరులు పాల్గొన్నారు.





# ఈదుల నాగులపల్లిలో బీరప్ప స్వామి విగ్రహ ప్రతిష్టాపన

- పాల్గొన్న కాంగ్రెస్ నేత కాట శ్రీనివాస్ గౌడ్

**పటాన్ చెరు,విశాలభారతి:**

తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఈదుల నాగులపల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ కామరతి సమేత బీరప్ప స్వామి విగ్రహ ప్రతిష్టాపన, ధ్వజస్తంభ ప్రతిష్టా మహోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ పాల్గొని స్వామివారి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామస్తులు ఆయనకు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ దేవాలయాలతో ఆధ్యాత్మిక వాతావరణం ఏర్పడుతుందని, ప్రజలంతా సుభిక్షంగా ఉంటారని చెప్పారు. ప్రతి ఒక్కరూ దైవచింతన అలవర్చుకోవాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, ఎల్. రవీందర్, రామ్మోహన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# మల్లన్న ఆశీస్సులతో ప్రజలందరూ చల్లగా ఉండాలి

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు,విశాలభారతి:**

మల్లన్న స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు మండలం బచ్చగూడెం గ్రామంలో సోమవారం నిర్వహించిన శ్రీ శ్రీశ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం, జాతర ఉత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు గ్రామ ప్రముఖులు ఎమ్మెల్యే జిఎంఆర్ ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం కార్పోరేటర్ పుష్ప నగేష్, మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు దశరథ రెడ్డి, వెంకట రెడ్డి, అంతిరెడ్డి, బిక్షపతి, రామచందర్, జంగారెడ్డి, గ్రామ ప్రముఖులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.




# వికలాంగుల పెళ్లికి ఉప్పల ఫౌండేషన్ చేయూత

**ఎల్బీనగర్ ,విశాలభారతి:**

ఎల్బీనగర్ నాగోల్ లో ఉప్పల శ్రీనివాస్ గుప్త క్యాంపు కార్యాలయంలో వరంగల్ కి చెందిన తెజవత్ బాలు, ఇస్లా గీత బొడప్పల్ గుడ్ వే ఫౌండేషన్ లో వివాహం కోసం వారి వివాహానికి పూస్తే మట్టెలు చీర,గాజులు ను టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త, ఐవిఎఫ్ ప్రధమ మహిళ ఉప్పల స్వప్న అందజేయడం జరిగింది.ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ ఉప్పల ఫౌండేషన్ ద్వారా అనేక పేద కుటుంబాలకు చెందిన వారికి పూస్తే మట్టెలు చీర గాజులు అందజేయడం జరుగుతుంది అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో రమణయ్య , గుడ్ వే ఫౌండేషన్ (వికలాంగుల సేవా సంస్థ) అధ్యక్షురాలు ఎరుపల్లి మంగమ్మ , ప్రధాన కార్యదర్శి షన్ముక రావు , కోటగిరి దివాధీనం తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా న్యాయమూర్తులు, న్యాయవాదుల క్రికెట్ పోటీలు

- ట్రోఫీ గెలుచుకున్న పివి మనవడు జస్టిస్ ఎన్వి శ్రావణ్ కుమార్ జట్టు



**హైదరాబాద్ ,విశాలభారతి:**

తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తులు, న్యాయవాదుల క్రికెట్ పోటీలు హైదరాబాద్ ఉప్పల్ లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో ఆదివారం ఉత్సాహంగా సాగాయి.ఈ పోటీలలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఆధ్వర్యంలో న్యాయమూర్తులు ఒక జట్టుగా,న్యాయవాదులు ఒక జట్టుగా క్రీడల్లో పోటీపడ్డారు. ఈ పోటీలలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జట్టు అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి పోటీలలో విజేతలుగా నిలిచి ట్రోఫీని కైవాసం చేసుకున్నారు. ఈ పోటీలలో హైకోర్టు న్యాయమూర్తి... మాజీ ప్రధాని పీవీ నరసింహారావు మనవడు జస్టిస్ ఎన్వి శ్రావణ్ కుమార్ మరియు జట్టు న్యాయమూర్తులు కలిసి ట్రోఫీని అందుకున్నారు.ఈ సందర్భంగా జస్టిస్ ఎన్ వి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ నిత్యం పని ఒత్తిడిలో ఉండే న్యాయమూర్తులు, న్యాయవాదులకు క్రీడలు మానసిక ఉల్లాసం,శారీరక దృఢత్వాన్ని కలిగిస్తాయన్నారు. క్రీడలతో ఆరోగ్యం ఆనందం లభిస్తాయన్నారు.ప్రత్యేకంగా న్యాయమూర్తులకు, న్యాయవాదులకు క్రీడా పోటీలు నిర్వహించడం సంతోషకరమన్నారు.ఈ సందర్భంగా క్రీడనిర్వహకులను అభినందించారు.ఈ పోటీలలో న్యాయమూర్తులు,మరియు న్యావ్యాధుల సంఘం తరపున ప్రభుత్వ సహాయ న్యాయవ్యాది ఇర్రి రవీందర్ రెడ్డి, గుడి మధుసూదన్ రెడ్డి బోయిని ఆనంద్ మరియు న్యాయవాదులు పాల్గొన్నారు.





# డివైడర్ ను ఢీ కొట్టిన స్కూల్ బస్సు

- విద్యార్థులకు తృటిలో తప్పిన ముప్పు
- ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో ఘటన

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:**

నలంద గ్రామర్ స్కూల్ డ్రైవర్ నిర్లక్షం కారణంగా డివైడర్ ను బస్సు ఢీ కొట్టిన సంఘటన ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం ఉదయం చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం బొంగ్లూర్ సమీపంలోని నలంద ప్రైవేటు స్కూల్ కు చెందిన బస్సు చింతపల్లి గూడ నుండి 4,5,6, వ తరగతికి చెందిన విద్యార్థులను ఎక్కించుకొని మంగళ్ పల్లి నుండి బొంగ్లూర్ వైపు వస్తుంది. ఈ క్రమంలో బొంగ్లూర్ సమీపంలోని కళ్లేం జంగారెడ్డి ఫంక్షన్ హాల్ ఎదురుగా ఉన్న రైస్ మిల్లు నుండి వరిపొట్టు లారీ బొంగ్లూర్ వైపు వెళ్తుంది. ఓవర్ స్పీడ్ లో ఉన్న ప్రైవేటు స్కూల్ బస్సు లారీని తప్పించబోయి డివైడర్ ను బలంగా ఢీకొట్టింది. ప్రమాదంలో డివైడర్ పైన ఉన్న సెంట్రల్ లైటింగ్ స్థంభం విరిగిపోయింది. దీంతో స్కూల్ బస్ లో ఉన్న పది మంది విద్యార్థిల్లో నాల్గోవ తరగతి చదువుతున్న సాత్విక్(9) మోచేతికి, స్కూల్ అటెండర్ మంగమ్మ (38)కు తలకు తీవ్ర గాయాలు కావడంతో పదిహేను కుట్లు పడ్డాయి. విద్యార్థులకు పెను ప్రమాదం తప్పడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. పోలీసులు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# మహిళ ఆత్మహత్యాయత్నం

- ఇబ్రహీంపట్నం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో ఘటన
- ఆస్తి తగాదాలే కారణం
- రెండో భార్యకు ఆస్తులు అప్పజెప్పరని ఆరోపణ చేసిన మొదటి భార్య



**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:**

ఓ మహిళ ఒంటిపై డీజిల్ పోసుకొని ఆత్మహత్యయత్నానికి ఒడిగట్టిన ఘటన సోమవారం ఇబ్రహీంపట్నం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో చోటుచేసుకుంది. యాచారం మండలంలోని మంతన్ గౌరెల్లి గ్రామానికి చెందిన జర్పుల భద్రియ, కమలబాయి అనే దంపతులకు గత కొన్నాళ్లుగా ఆస్తి గొడవలు కొనసాగుతున్నాయి. వీరికి ఒక కొడుకు, ఇద్దరు ఆడపిల్లలున్నారు. కొన్నాళ్లు ఉపాధి కోసం నగరంలో నివాసం ఉంటూ చిన్నా.. చితికా పనులు చేసుకుని జీవనం సాగించేవారు. ఈ క్రమంలో కమలబాయి భర్త బద్రీయ తరచుగా తన స్వగ్రామమైన మంతన్ గౌరెల్లికి వచ్చి పోతుండేవారు. ఈ క్రమంలో పద్మ అనే మరో మహిళతో పరిచయం ఏర్పడింది. ఆమెను రెండో వివాహం చేసుకున్నాడు. కానీ మొదటి భార్య కమలబాయికి విడాకులు ఇవ్వకుండానే పద్మను రెండో వివాహం చేసుకోవడంతో ఇరువురి మధ్య గొడవలు చోటు చేసుకున్నాయి. ఈ క్రమంలో అతని పేరుతో ఉన్న రెండు ఎకరాల భూమిలో వాటా కోసం మొదటి భార్య జర్పుల కమలబాయి ఇబ్రహీంపట్నం కోర్టులో 2021లో కేసు వేసింది. కోర్టులో కేసు కొనసాగుతుండగానే భర్త జర్పుల బద్రియ తన రెండో భార్య పద్మతో కలిసి 20 గుంటల భూమిని అమ్మాడు. మరో ఎకరా భూమిని ఇతరులకు అమ్మేందుకు బేర సారాలు కుదుర్చుకున్నాడు. కొన్నాళ్లు కేసును నడిపించిన తమ అడ్వకేట్లు తర్వాత కేసు నుంచి తప్పుకుంటున్నారని ఆందోళన వెలిబుచ్చింది. చేసేది లేక ఇబ్రహీంపట్నం కోర్టు ఆవరణలో సోమవారం ఒంటిపై డీజిల్ పోసుకొని ఆత్మహత్యయత్నానికి పాల్పడింది. ఆమెను వెంటనే చుట్టుపక్కల వారు అడ్డుకున్నారు. ఇబ్రహీంపట్నం పోలీసులకు సమాచారం అందించారు. ఇబ్రహీంపట్నం పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కి తరలించారు. అడ్వకేట్లు అన్యాయం చేస్తున్నారని భావిస్తే.. బార్ అసోసియేషన్ లో ఫిర్యాదు చేయాలని ఆమెకు కౌన్సిలింగ్ ఇచ్చారు. న్యాయస్థానంలోనే చట్టపరంగా కొట్లాడాలని సూచించారు. కోర్ట్ తీసుకునే నిర్ణయమే తుది నిర్ణయమని అన్నారు.



# పట్టభద్రుల ఎమ్మెల్సీ బరిలో మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్

- కరీంనగర్ లో నామినేషన్ దాఖలు
- విద్యావంతులు విజ్ఞతతో ఓటు వేయండి..
- పట్టభద్రుల సమస్యల పరిష్కారమే నా ప్రధాన ఎజెండా

**పటాన్ చెరు,విశాలభారతి:**

రామచంద్రాపురం మాజీ ఎంపీపీ నాలకంటి యాదగిరి యాదవ్ ఆదిలాబాద్, కరీంనగర్, మెదక్, నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో నిలిచారు. సోమవారం కరీంనగర్ కలెక్టరేట్లో ఎన్నికల రిటర్నింగ్ అధికారి పమెలా సత్పతి సమక్షంలో ఆయన నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా యాదగిరి యాదవ్ మాట్లాడుతూ..నాలుగు ఉమ్మడి జిల్లాల పరిధిలోని పట్టభద్రుల సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండాగా ప్రచారం నిర్వహించబోతున్నట్లు తెలిపారు. గ్రామ స్థాయి నుండి నియోజకవర్గ స్థాయి వరకు గ్రామ పంచాయతీ వార్డు సభ్యుడిగా, ఉప సర్పంచ్ గా, మండల పరిషత్ అధ్యక్షుడుగా, న్యాయవాదిగా, కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శిగా పనిచేసిన అనుభవంతో పాటు 50 కంపెనీలలో కార్మిక నాయకుడిగా కార్మికుల సమస్యలు పరిష్కారానికి అవిశ్రాంత కృషి చేయడం జరిగిందని తెలిపారు. గతంలో పనిచేసిన ఎమ్మెల్సీలు అందరూ పట్టభద్రులను ఓట్ల కోసం వాడుకున్నారే తప్ప.. వారి సమస్యల పరిష్కారానికి ఏనాడు కృషి చేయలేదని అన్నారు. నాలుగు జిల్లాల పరిధిలోని ప్రతి పట్టభద్రుడిని స్వయంగా కలిసి ఓట్లు అభ్యర్థిస్తానని తెలిపారు. అందరి ఆశీస్సులతో ఎమ్మెల్సీగా ఘన విజయం సాధిస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గూడెం మదుసుదన్ రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ యాదగిరిగౌడ్, సందీప్ రెడ్డి, నాగమల్లేష్‌లు పాల్గొన్నారు.



# జాన్ వెస్లీని కలిసిన వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు


**సూర్యాపేట,విశాలభారతి:**

సిపిఎం రాష్ట్ర కార్యదర్శిగా ఇటీవల జరిగిన పార్టీ రాష్ట్ర 4 మహాసభలో ఎన్నికైన జాన్ వెస్లీని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని మాకినేని పున్నయ్య భవన్ లో సోమవారం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీని కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు ములకలపల్లి రాములు, మట్టిపల్లి సైదులు, డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం మహిళా కూలీల జిల్లా కన్వీనర్ జంపాల స్వరాజ్యం, వ్యవసాయ కార్మిక సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షులు బొజ్జ చిన్న వెంకులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక



# అఖండ2లో బాలయ్య నెగిటివ్ రోల్?



నటసింహ నందమూరి బాలకృష్ణ ఈ మధ్య వరుస సక్సెస్‌లతో ఫుల్ జోష్ మీదున్నాడు. దానికి తోడు రీసెంట్ గా కేంద్రప్రభుత్వం ఆయనకు పద్మభూషణ్ పురస్కారాన్ని కూడా అనౌన్స్ చేసింది. దీంతో ఆయన, ఆయన ఫ్యాన్స్ ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. రీసెంట్ గా సంక్రాంతికి డాకు మహారాజ్ సినిమాతో బాలయ్య ప్రేక్షకుల్ని అలరించిన విషయం తెలిసిందే.ఇక డాకు మహారాజ్ తర్వాత సినిమా కోసం బాలయ్య బోయపాటి శ్రీనుతో మరోసారి చేతులు కలిపాడు. వీరిద్దరి కాంబోలో వచ్చిన బ్లాక్ బస్టర్ అఖండ సినిమాకు సీక్వెల్ గా అఖండ2 తాండవం పేరిట ఈ సినిమా తెరకెక్కుతోంది. ఇప్పటికే అఖండ2 తాండవం పూజా కార్యక్రమాలు పూర్తి చేసుకుని సెట్స్ పైకి కూడా వెళ్లింది. శరవేగంగా షూటింగ్ పూర్తి చేసుకుంటున్న అఖండ2 తాండవంపై అందరికీ భారీ అంచనాలున్నాయి. ఇదిలా ఉంటే ఈ సినిమా గురించి ప్రస్తుతం నెట్టంట ఓ ఇంట్రెస్టింగ్ న్యూస్ వినిపిస్తోంది. అఖండ2లో బాలయ్య ద్విపాత్రాభినయం చేస్తున్న విషయం తెలిసిందే. ఆ రెండు పాత్రల్లో ఓ పాత్రకు నెగిటివ్ షేడ్స్ ఉంటాయని అంటున్నారు. అఖండ2 ఇంటర్వెల్ లో బాలయ్య సెకండ్ క్యారెక్టర్ రివీల్ అవుతుందని, సినిమా మొత్తానికి ఇదే హైలైట్ గా నిలుస్తోందని తెలుస్తోంది. బాలయ్య నెగిటివ్ రోల్ పై వస్తున్న వార్తలు నిజమైతే మాత్రం అఖండ2లో బాలయ్య నట విశ్వరూపాన్ని చూడొచ్చు. అయితే ఈ సినిమాలో ఆది పినిశెట్టి కీలక పాత్రలో కనిపించనుండగా, ఆది చేస్తున్నది విలన్ పాత్ర అని వార్తలు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉంటే అఖండ2 కోసం ఒక్కో భాష నుంచి ఒక్కొక్కరిని తీసుకుని సినిమాపై బజ్ ను పెంచాలని బోయపాటి ప్లాన్ చేస్తున్నాడట. ఈ సినిమాను నందమూరి తేజస్విని సమర్పిస్తుండగా, 14 రీల్స్ బ్యానర్ లో రామ్ ఆచంట, గోపీ ఆచంట నిర్మిస్తున్నారు. అఖండకు సంగీతం అందించిన తమన్ ఈ సినిమాకు కూడా సంగీతం అందించనున్నాడు.

# బన్నీకి నో.. తారక్‌కి ఎస్



ఖాన్‌లతో జత కట్టకుండా.. సోలోగా తొమ్మిదొందల కోట్ల హిట్‌ను కొట్టిన క్రెడిట్ శ్రద్ధా కపూర్‌ది. 'స్త్రీ2' తర్వాత బాలీవుడ్‌లో ఆమె క్రేజ్ అమాంతం పెరిగిపోయింది. ఆమెతో సినిమా చేసేందుకు నిర్మాతలు క్యూ కడుతున్న పరిస్థితి. ఇంతటి క్రేజ్‌ని ఎంజాయ్ చేస్తూ.. ఓ ఐటమ్ సాంగ్‌లో నటించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందట శ్రద్ధా కపూర్. ప్రస్తుతం బీటౌన్‌లో ఈ వార్త చర్చనీయాంశమైంది. హృతిక్, తారక్ కలిసి నటిస్తున్న మల్టీస్టారర్ 'వార్ 2'లోని కీలక సన్నివేశంలో వచ్చే ఐటమ్‌నంబర్ కోసం శ్రద్ధను సంప్రదించారట దర్శకుడు అయాన్ ముఖర్జీ. సింగిల్ సిట్టింగ్‌లోనే ఈ పాటలో నర్తించేందుకు శ్రద్ధ ఓకే చెప్పిందట. హీరోయిన్‌గా చేస్తే ఇచ్చేంత పారితోషికం ఒక్క పాటకే ఇచ్చేందుకు అగ్రిమెంట్ కుదరటం వల్లే శ్రద్ధా కపూర్ ఓకే చెప్పిందని బీటౌన్‌లో గుసగుసలు వినిపిస్తున్నాయి. నిజానికి రెండేళ్ల క్రితం ఐటమ్ సాంగ్ కోసమే 'పుష్ప2' టీమ్ శ్రద్ధా కపూర్‌ని సంప్రదించింది. కానీ ఆమె ఒప్పుకోలేదు. దాంతో ఆ ఛాన్స్ శ్రీలీలను వరించింది. ఇప్పుడు 'వార్ 2' సాంగ్‌కి మాత్రం శ్రద్ధ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చేసింది. అంటే.. బన్నీకి నో చెప్పి.. తారక్‌కు ఎస్ చెప్పిందన్నమాట. ప్రస్తుతం ఈ విషయంపై బాలీవుడ్‌లో చర్చోపచర్చలు జరుగుతున్నాయి.

# ఓటీటీ కంటే ముందు టీవీ లోకి ..



విక్టరీ వెంకటేష్ హీరోగా నటించిన సంక్రాంతికి వస్తున్నాం సినిమా బ్లాక్ బస్టర్ హిట్టైన విషయం తెలిసిందే. ప్రాంతీయ చిత్రంగా రిలీజైన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద రూ.300 కోట్లకు పైగా కలెక్ట్ చేసి రికార్డు సాధించింది. అనిల్ రావిపూడి దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా సంక్రాంతికి రిలీజైన అన్ని సినిమాల కంటే ఎక్కువగా ప్రేక్షకాదరణ పొందింది.ఈ సినిమా ఎప్పుడెప్పుడు ఓటీటీలోకి వస్తుందా అని ఆడియన్స్ ఎంతో ఆతృతగా ఎదురుచూస్తున్న క్రమంలో అందరికీ ఓ ట్విస్ట్ ఎదురైంది. సంక్రాంతికి వస్తున్నాం సినిమా ఓటీటీలో కంటే ముందే టీవీలోకి రానుందని అప్డేట్ వచ్చింది. ఈ విషయాన్ని జీ తెలుగు అధికారికంగా అనౌన్స్ చేసింది. సంక్రాంతికి వస్తున్నాం సినిమా ఓటీటీలో కంటే ముందుగా జీ తెలుగులో టీవీ ప్రీమియర్ కు రానున్నట్లు జీ సంస్థ తెలిపింది. సంక్రాంతికి వస్తున్నాం సినిమా ఓటీటీ కంటే ముందు తొలిసారి టీవీలోకే రానుందని ఓ ప్రోమో ను రిలీజ్ చేస్తూ జీ తెలుగు ఛానెల్ తెలిపింది. సంక్రాంతి వైబ్ కు మరోసారి రెడీ అవాలని చెప్తూ సోషల్ మీడియాలో ఈ విషయాన్ని వెల్లడించారు. జీ5లో ఫిబ్రవరి మూడో వారంలోనే సంక్రాంతికి వస్తున్నాం స్ట్రీమింగ్ కు రానుందని వార్తలు వచ్చాయి. కానీ ఎవరూ ఊహించని విధంగా ఇప్పుడు సంక్రాంతికి వస్తున్నాం జీ తెలుగు టీవీ ఛానెల్లో ప్రీమియర్ కు రావడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. అసలే ఈ సినిమాకు ఫ్యామిలీ ఆడియన్స్ లో మంచి క్రేజ్ ఉంది. ఈ మూవీకి ఫ్యామిలీ ఆడియన్స్ థియేటర్లలోనే బ్రహ్మరథం పట్టిన సంగతి తెలిసిందే. పండగ సినిమాల్లో సంక్రాంతికి వస్తున్నాం విజేతగా నిలవడానికి కారణం కూడా ఫ్యామిలీ ఆడియన్సే. అయితే ఇప్పుడు ఓటీటీ కంటే ముందుగా టీవీ ఛానెల్ లోకి సినిమా వస్తుండటంతో ఈ విషయం మరింత ఆసక్తికరంగా మారింది. సంక్రాంతికి వస్తున్నాం సినిమా మొదటి సారి టెలివిజన్‌లో ప్రసారమవుతున్న కారణంగా జీ తెలుగు ఛానెల్ కు భారీ టీఆర్పీ దక్కడం ఖాయంగా కనిపిస్తోంది. త్వరలోనే సినిమా ప్రసారమయ్యే డేట్ ను జీ తెలుగు వెల్లడించనుంది.

# ఎవరినీ వదిలిపెట్టను



నాగ చైతన్య, సాయి పల్లవి జంటగా చందు మొండేటి డైరెక్షన్లో తెరకెక్కిన సినిమా తండేల్. ఈ సినిమాను గీతా ఆర్ట్స్ 2 బ్యానర్ లో బన్నీ వాసు నిర్మించారు. లవ్ స్టోరీగా వచ్చిన ఈ సినిమా యూత్ ఆడియన్స్ ని విశేషంగా ఆకట్టుకుంటుంది. ముఖ్యంగా చైతన్య, సాయి పల్లవిల కెమిస్ట్రీ అదిరిపోయింది. దేవి శ్రీ ప్రసాద్ మ్యూజిక్ కూడా సినిమాకు నెక్స్ట్ లెవెల్ క్రేజ్ వచ్చేలా చేసింది. నాగ చైతన్య కెరీర్ బెస్ట్ పర్ఫార్మెన్స్ తో తండేల్ సినిమా బాక్సాఫీస్ దగ్గర మంచి వసూళ్లు రాబడుతుంది.సినిమా సూపర్ హిట్ టాక్ తెచ్చుకుని వసూళ్లు అదరగొడుతున్నాయన్న సంతోషంలో ఉన్న మేకర్స్ కి ఈ సినిమా పైరసీ భూతం సినిమాని కిల్ చేస్తుందన్న భయం పట్టుకుంది. నిర్మాత బన్నీ వాసు మాట్లాడుతూ తండేల్ పైరసీ చేసిన వారిని వదిలిపెట్టేది లేదని అన్నారు. యువకులు ఎవరు ఇందులో ఇరుక్కోవద్దు.. పోలీసులు చాలా ఈజీగా ఐపీ అడ్రస్ లు ట్రాక్ చేస్తారు.. అంతేకాదు మేము బాధపడింది ఏంటంటే ఆర్టీసీ బస్సుల్లో కూడా పైరసీ వేస్తున్నారు. రిలీజైన 3వ రోజు ఆర్టీసీ బస్సుల్లో సినిమా వస్తే ప్రొడ్యూసర్స్ ఏం చేయాలి. ఈ పైరసీలో అందరికన్నా ముందు బాధితుడు పవన్ కళ్యాణ్ గారు. అత్తారింటికి దారేది సినిమా రిలీజ్ ముందు లీక్ అయితే అందరం ఉండి ఆ సినిమాకు ఎన్ని కష్టాలు పడ్డామో అందరికీ తెలిసిన విషయమే.. ఈ విషయాన్ని కళ్యాణ్ గారి దృష్టికి తీసుకెళ్తాం.. సినిమాటోగ్రఫీ మినిస్టర్ దుర్గేష్ గారిని కలుస్తామని అన్నారు బన్నీ వాసు. ఈ విషయాన్ని చాలా సీరియస్ గా తీసుకుంటున్నాం..

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.